విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 07 ఆగస్టు 2025 8 పేజీలు

కదం తొక్కిన కామ్రేడ్లు

- భారీ ప్రజాప్రదర్శన
- కోలాహలంగా ప్రారంభమైన సీపీఐ తూర్పుగోదావరి జిల్లా 26వ మహాసభలు

విశాలాంధ్ర – రాజమహేంద్రవరం : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తూర్పు గోదావరి జిల్లా 26వ మహా సభలు రాజమహేంద్ర వరంలో బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దీంతో నగరమంతా సూర్యుడు ఎర్రని దుప్పటి కప్పేశాడా అన్న చందంగా నగరంలోని ప్రధాన కూడళ్ళన్నీ ఎరుపుమయంగా మారాయి. దీనికి తోడు సీపీఐ జెండాలు చేత బూనిన కార్యకర్తలంతా యుద్ధానికి వెళ్ళే వీర సైనికుల్లా దర్శన మిచ్చారు. నగరంలోని అనేక ప్రాంతాలు సీపీఐ జెండాలు, తోరణాలతో నిండి నగరమంతా సామాన్య ప్రజల సంఘటిత శక్తికి నిదర్శనంగా దర్శనమిచ్చింది. ఈ మహాసభల సంద ర్భంగా బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాక మధు ఆధ్వర్యంలో ప్రజా నాట్యమండలి కళాకారులతో నృత్య ప్రదర్శనలు, జానపద గేయాలతో వేలాది మంది కార్యకర్తలతో స్థానిక చర్చి గేటు నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రదర్శన అగ్ర భాగాన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి. సత్యనారాయణ మూర్తి, జాతీయ కార్య వర్గ సభ్యురాలు అక్కినేని వనజ, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, సీపీఐ జిల్లా సహాయ కార్య దర్శులు కొండ్రపు రాంబాబు, రేఖా భాస్కర్‌రావు, కాకినాడ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, కోనసీమ కార్యదర్శి దేవా రాజేంద్ర ప్రసాద్, ఏఐటీయూసీ జాతీయ సమితి సభ్యులు తోకల ప్రసాద్, సీపీఐ నగర కార్యదర్శి ▶మిగతా 2లో..

సత్యసాయి వర్కర్లకు జీతాలు చెల్లించాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్

విశాలాంధ్ర–కొయ్యలగూడెం: సత్యసాయి డ్రింకింగ్ వాటర్ మెయింటెనెన్స్ వర్కర్లకు చెల్లించాల్సిన తొమ్మిది నెలల బకాయిలు తక్షణం చెల్లించాలని శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ మెయింటినెన్స్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో యూని యన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డేగా ప్రభాకర్ మాట్లాడుతూ శ్రీసత్యసాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ కార్మికులు 9 నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడు తున్నారని తెలిపారు. ఈ నెల 21వ తేదీ వరకు గడువిస్తున్నామని, జీతాలు చెల్లించని పక్షంలో 22వ తేదీ నుండి కార్మికు లందరు సమ్మెకు వెళతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండల సీపీఐ కార్యదర్శి ఆంజనేయులు, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.శివ, సత్యనారా యణ, ఆచంట సత్యనారా యణ, పిల్లి నాగ వీరబాబు, బొంత బాబు వరప్రసాద్, శ్రీనివాసు, వీరబాబు, రమేష్‌బాబు, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

15 టన్నుల రేషన్ బియ్యం పట్టివేత

వాహనం సీజ్, డ్రైవర్‌పై కేసు నమోదు

విశాలాంధ్ర – రాజానగరం : తక్కువ సమయంలో ఎక్కువ సంపాదించాలనే ఉద్దేశ్యంతో పలువురు వివిధ మార్గాలను ఎంచుకుంటు న్నారు. పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ కొంతమంది లక్షల్లో దోచుకుంటున్నారు. ఏపీలో ఎక్కడి ఎక్కడి నుండో వస్తూ రాజానగరం మండలం వద్దకు వచ్చేసరికి అధికారులకు అడ్డంగా దొరికిపోతున్నారు. ఇప్పటివరకు రేషన్ బియ్యం ప్లాస్టిక్ సంచుల్లో తరలించే వారు. బుధవారం పట్టుబడ్డ లారీలో నేరుగా ప్రభుత్వం సరఫరా చేస్తున్న గోనె సంచుల్లోనే బియ్యాన్ని తరలిస్తూ ▶మిగతా 2లో..

జిల్లా సమగ్ర అభివృద్ధిపై

రేపు సదస్సు

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర–ఏలూరు: ఏలూరు జిల్లా సమగ్ర అభివృద్ధిపై సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ శుక్రవారం ఏలూరులో సదస్సు నిర్వహించనున్నట్టు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. బుధవారం స్థానిక స్ఫూర్తి భవనంలో సీపీఐ నాయకులు జిల్లా సదస్సుపై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరిం చారు. సీపీఐ శత వార్షికోత్సవాలతోపాటు ▶మిగతా 2లో..

కాలుష్య నియంత్రణకు చర్యలు

కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర–ఏలూరు: ఏలూరు నగరంలో వాయు కాలుష్యం నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన కాలుష్య నియంత్రణా మండలి,నగరపాలక సంస్థ, రవాణా,పోలీస్,అటవీ, పరిశ్రమలు తదితర అధికారులతో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్ సిపి) జిల్లాస్థాయి అమలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరు నగర వాసులకు స్వచ్ఛమైన గాలి, మంచి వాతావరణాన్ని అందిం చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు కేంద్ర కాలుష్య నియంత్రణా మండలి దేశంలోని వాయు కాలుష్యం కలిగిన నగరాల్లో కాలుష్య నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. నగరంలో వాయు కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టేందుకు ముందస్తుగా రూ.6.77 కోట్లు కేంద్ర పర్యావరణ శాఖ నిధులు మంజూరు చేసిందన్నారు. నగరంలో 2024–2025 పనులను సమీక్షించి త్వరగా పూర్తిచేయాలని నగరపాలక సంస్థ, పోలీస్ శాఖలను కలెక్టర్ ఆదేశించారు.క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం కింద నగరంలో చేపట్టబోయే పనులపై సమీక్షించారు. నగర ప్రజలకు ▶మిగతా 2లో..

రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గంలో

పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ

- క్షేత్ర స్థాయి పర్యటనతో పిఎస్‌ల స్థల పరిశీలన
- అర్బన్ ఓటర్లకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా 263 పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన : కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర – తూర్పుగోదావరి : రాజమండ్రి సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్, ▶మిగతా 2లో..

రహదారి పనుల వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేయాలి : జేసీ ధాత్రిరెడ్డి

విశాలాంధ్ర-ముదినేపల్లి : జాతీయ రహదారి విస్తరణ పనుల క్రమంలో ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం ఇటీవల ఇస్రో విశ్రాంత ఉద్యోగి కారు కాలువలోకి దూసుకెళ్లి మృతి చెందగా ఇక్కడ పరిస్థితులను స్వయంగా సమీక్షించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, ఎస్పీ కె. ప్రతాప్ కిషోర్ అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా కారు ప్రమాదం జరిగిన పోలరాజ్ మురుగు కాలువను, ప్రమాద సూచికలను పరిశీలించారు. అనంతరం ముదినేపల్లి సెంటర్లో రహదారి విస్తరణ పనుల్లో ప్రమాద సూచికలు లేకపోవడం గుర్తించారు. గ్రామస్తులు, వాహనదారులు రహదారిని పరిశీలిస్తున్న జేసీని కలిసి ఇబ్బందులను దృష్టికి తెచ్చారు. పనులు ఒక క్రమ పద్ధతిలో జరగడంలేదని రహదారి అంతా బురదమయం , గుంతలు ఏర్పడడం , ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడంవల్లనే గుంతల్లో పడుతున్నారని ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇందుకు స్పందించిన జేసీ వారం రోజుల్లో రహదారి విస్తరణ పనుల వద్ద ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ అచ్యుత అంబరీష్, డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ , సీఐ రవికుమార్, తహసిల్దార్ లతీఫ్ పాష, ఎస్ఐ వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర - కలిదిండి: ప్రైవేటు పాఠశాలల వాహనాలను ఏలూరు మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ స్వామి, రూరల్ సీఐ రవికుమార్ తో కలిసి తనిఖీ చేశారు. బుధవారం మండలంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల వాహనాలను స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల వాహనాల డ్రైవర్లు వాహనాలను జాగ్రత్తగా నడపా లని సూచించారు. డ్రైవర్లు విద్యార్థులను ఇంటి నుంచి పాఠశాలకు, పాఠశాల నుంచి ఇంటి వరకు క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. పాఠశాల వాహనాలు డ్రైవింగ్ చేసేటప్పుడు ఇబ్బందిగా ఉంటే వెంటనే పాఠశాల యాజమాన్యానికి తెలియజేయాలని తెలిపారు. పాఠశాలల వాహనాలు పత్రాలను, ఫిట్నెస్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వి. వెంకటేశ్వరరావు పాఠశాలల యాజమాన్యం, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

పట్టివేత (1వ పేజీ తరువాయి)

దొరికిపోయారు. ఈ ఘటనకు సంబంధించి ఎంఎస్వో గొలుగూరి బాపిరాజు మాట్లాడుతూ మండలంలోని దివాన్ చెరువు సమీపంలోని ఆటో నగర్ సమీపంలో నాలుగవ నంబరు జాతీయ రహదారి పై వాహనాలు సోదాలు చేస్తుండగా కొవ్వూరు వైపు నుండి దివాన్ చెరువు వైపు అక్రమ రేషన్ బియ్యంతో వస్తున్న ఏపీ 26 టి ఎల్ 2677 నంబరు గల అశోక్ లేల్యాండ్ లారీని పట్టుకొని సీజ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, మూలపాడు గ్రామానికి చెందిన తంగిరాల ఏడుకొండలు అనే డ్రైవర్ విచారణలో పలు విషయాలు వెల్లడించారన్నారు. డ్రైవర్‌ను విజయవాడ బెంజ్ సర్కిల్‌లో కారు ఎక్కించుకుని, దేవరపల్లి తీసుకువచ్చి లారీ అప్పగించినట్లు చెప్పారు. లారీ ముందు ఒక తెల్ల రంగు కారులో ఇద్దరు వ్యక్తులు ఎస్కార్ట్‌గా వెళ్తూ దివాన్ చెరువు సెంటర్‌లో ఆగి ఉంటామని, కారు వెనుక రమ్మని సదరు డ్రైవర్ దేవరపల్లి లారీ పార్కింగ్ పాయింట్ నుంచి బయలు దేరినట్లు చెప్పారు. అన్లోడింగ్ వివరములు తనకు తెలియవనీ ఎటువంటి కాగితములు తనకు ఇవ్వలేదన్నారు. లోడు కూడా మొక్కజొన్న అని చెప్పినట్లు డ్రైవర్ చెప్పాడని పేర్కొన్నారు. కారులో తీసుకువచ్చిన వ్యక్తి ఫోన్ నంబరు మాత్రం తన వద్ద ఉందని చెప్పారు. ఆ నంబర్ కి ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వస్తుందని, ట్రూ కాలర్‌లో మొహమ్మద్ అలియా అని వచ్చిందన్నారు. పట్టుబడ్డ సొత్తును లెక్కించగా 324 సంచుల్లో 15190 కేజీలు బియ్యం ఉన్నాయని,వాటి విలువ రు.6,98,740, లారీ విలువ రూ.12,00,000 మొత్తం సీజర్ విలువ.. రూ. 18,98,740 అని తెలిపారు.

సేవలపై అవగాహన కలిగి వుండాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: ప్రజలందరూ ప్రభుత్వం అందించే సేవలపై అవగా హన కలిగి వుండా లని బొర్రంపాలెం పంచాయతీ కార్యదర్శి పగడాల నాగేశ్వరరావు తెలిపారు. బొర్రం పాలెం గ్రామంలో మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ పై స్థానిక సచివాలయ సిబ్బందితో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల చేతిలో ప్రభుత్వం, దేశంలోనే తొలిసారిగా ఆంధ్ర ప్రదేశ్‌లో వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 200 పైగా సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

కామ్రేడ్లు (1వ పేజీ తరువాయి)

వి. కొండలరావు, సహాయ కార్యదర్శి సప్పా రమణ, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి. లావణ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు చింతలపూడి సునీల్, పి. త్రిమూర్తులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పంతం నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట లక్ష్మణ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రెడ్డి రమణ, పేపర్ మిల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి.ఏ. రామారావు, జట్ల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి నల్లా రామారావు, ప్రజా నాట్య మండలి కళాకారులు, డప్పుల బృందం తో ప్రదర్శన మారు మ్రోగింది. ఈ ప్రదర్శన సుబ్రహ్మ ణ్యం మైదానంలోని చిట్టూరి ప్రభాకర్ చౌదరి వేదికకు చేరుకుంది. వేలాది మంది కార్మికులు, కష్ట జీవులు ఎర్రదుస్తులు, జెండాలు, ఫ్లెక్సీలు చేతబూని ప్రదర్శనలో పాల్గొన్నారు. 26వ జిల్లా మహా సభ సందర్భంగా మహిళలు 26 జెండాలు పట్టుకుని ప్రదర్శనలో అగ్ర భాగాన నిలిచారు. ఈ ప్రదర్శనలో ఇద్దరు చిన్నారులు సైతం ఎర్ర జెండాలు పట్టుకుని కదులుతుండడం చూపరులను ఆకట్టుకుంది. అనంతరం 4 గంటలకు బహిరంగ సభ ప్రారంభమైంది.

చర్యలు (1వ పేజీ తరువాయి)

స్వచ్ఛమైన గాలిని అందించేందుకు తీసుకోవలసిన చర్యలను సమావేశంలో చర్చించారు. వాయు కాలుష్య స్థాయి 20 నుండి 80 శాతం వరకు తగ్గించి గాలిలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవలసివుందన్నారు. నగరంలోని శాంతినగర్, కలెక్టర్ ఆఫీస్,కోర్టు ప్రాంతాల్లో ప్లాంటేషన్, గార్డెనింగ్ పై సోషల్ ఫారెస్టు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జ్యూట్ మిల్లు నుండి కృష్ణాకాలువ బండపై పార్కు అభివృద్ధి, మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. గూడ్స్ షెడ్ వద్ద,ఏలూరు రైల్వే షెడ్ కూడళ్లు,రోడ్డు కూడళ్ల వద్ద, వైట్ వెట్ మ్యాపింగ్ చేయాలన్నారు.నగరంలో పైప్ లైన్ల ద్వారా వంట గ్యాస్ పంపిణీ గురించి వివరాలు తెలుసుకున్నారు. సమావేశంలో కాలుష్య నియంత్రణా మండలి పర్యావరణ ఇంజనీరు కె.వెంకటేశ్వరరావు,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎ.భానుప్రతాప్,జిల్లా పరిశ్రమల అధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, జెడ్పి సిఇఓ. ఎం.శ్రీహరి, సిపిసిబి కన్సల్టెంట్ కోమలి లతోపాటు రవాణా,పోలీస్, వ్యవసాయ, పౌరసరఫరాలు, అటవీ,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

హేతుబద్ధీకరణ (1వ పేజీ తరువాయి)

జిల్లా ఎన్నికల అధికారి, రాజమండ్రి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి. ప్రశాంతి క్షేత్రస్థాయిలో వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజమండ్రి సిటీ పరిధిలో ప్రస్తుతం 241 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు 2026 ప్రత్యేక సార్వత్రిక పునసమీక్ష ప్రక్రియను అనుసరించి ఓటర్ల జాబితాకు అనుగుణంగా వారికి సమీపంలో పోలింగ్ కేంద్రాలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాజమండ్రి సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలో హేతుబద్ధీకరణలో భాగంగా 241 కేంద్రాలను పునఃపరిశీలించి, 5 కేంద్రాల ప్రదేశ మార్పు, 22 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, 62 కేంద్రాల విలీనం/తొలగింపు వంటి మార్పులు చేపట్టామన్నారు. మొత్తం 263 పోలింగ్ కేంద్రాలను రాజమండ్రి సిటీ నియోజక వర్గంలో ప్రతిపాదించినట్టు తెలిపారు. ఓటర్ల సంఖ్య, ఇంటి నంబర్లు, భౌగోళిక పరిస్థితులు, సౌకర్యాలు వంటి అంశాల ఆధారంగా ఓటర్ల నివాస ప్రాంతాలకు సమీపంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాటును దృష్టిలో పెట్టుకుని ఈ మార్పులు ప్రతిపాదించినట్లు తెలిపారు.

తూర్పు గోదావరి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ప్రస్తుత పోలింగ్ కేంద్రాలు 1581 ఉండగా, వాటిలో ఆయా నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ప్రతిపాదించిన పోలింగ్ కేంద్రాల ప్రాంతం మార్పు 18 , పేరు మార్పు 41, కొత్త కేంద్రాలు 217 , విలీనం/తొలగింపు 138, మొత్తం మార్పులు జరిగినట్టు తెలిపారు. 414 హేతుబద్ధీకరణ జరిగిన అనంతరం 1798 పోలింగ్ కేంద్రాలు ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ పి. ప్రశాంతితో పాటు రాజమండ్రి అర్బన్ తహసీల్దార్ పి హెచ్ జీ ఆర్. పాపారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సదస్సు (1వ పేజీ తరువాయి)

28వ రాష్ట్ర మహాసభలు ఈ నెల 23 నుండి 25 వరకు ఒంగోలులో జరుగుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఏలూరు జిల్లా సమగ్ర అభివృద్ధిపై సదస్సును నిర్వహిస్తున్నట్టు కృష్ణ చైతన్య తెలిపారు. జిల్లా కేంద్రం ఏలూరులో ఉన్న రెండు జూట్ మిల్లులు మూతపడిన కారణంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 20,000 మంది ఉపాధిని కోల్పోయారని ఆయన తెలిపారు. జిల్లాలో వరితోపాటు అనేక వాణిజ్య పంటలు పండుతున్నాయని పంటలకు అనుగుణంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితుల సమస్యల పరిష్కారం, చింతలపూడి ఎత్తిపోతల పథకం పరిపూర్తి, కొల్లేరు సరస్సు పరిరక్షణ, చింతలపూడి, నూజివీడు ప్రాంతా లలో ఉన్న బొగ్గును వెలికి తీయడం ద్వారా వేలాది మందికి ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. తద్వారా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ సదస్సు నిర్వహిస్తున్నట్లు చైతన్య తెలిపారు.

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సదస్సు ఈనెల 8వ తేదీ శుక్రవారం ఉదయం గం.10లకు ఆర్ఆర్ పేట లో వున్న సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ప్రారంభమవుతుందన్నారు. సదస్సుకు ముఖ్యవక్తగా దారి దీపం మాసపత్రిక సంపాదకులు డివివిఎస్ వర్మ, వక్తలుగా విశ్రాంత తహశీల్దార్ గుబ్బల నాగేశ్వరరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, కమ్యూనిజం పత్రిక సంపాదకులు చలసాని వెంకట రామారావు పాల్గొంటున్నారని వెంకటేశ్వరరావు తెలి పారు. సదస్సుకు జిల్లా అభివృద్ధిని కాంక్షించే వారంతా హాజరుకావాలని ఆయన కోరారు. కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, పరక శ్యామల, సీపీఐ నాయకులు పొట్లేలు పెంటయ్య, పి. కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పతాకం ప్రతి ఇంటిపై ఎగరవేయండి

విశాలాంధ్ర- ఉంగుటూరు : ప్రతి ఇంటిపై త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి దేశభక్తిని చాటుకోవాలని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో హర్ ఘర్ తిరంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాండే లక్ష్మీ సునీత రాజారావు, ఎంపీడీవో జీ ఆర్ మనోజ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మద్యం అక్రమంగా విక్రయిస్తున్న దుకాణం పై దాడి

విశాలాంధ్ర -లింగపాలెం: బాదరాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణంపై ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్నబాబు తమ సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో 76 మద్యం క్వార్టర్ బాటిళ్లు, 2,57,400 నగదు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం విక్రయిస్తున్న వెంకటరమణపై కేసు నమోదు చేశారు.

గోపవరంలో తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర -ముసునూరు: మండలంలోని గోపవరం అంగన్వాడి కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవం సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కార్యక్రమానికి హాజరైన పసిబిడ్డ తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తప్పనిసరిగా ముర్రుపాలు తాగించాలని, పాలు పట్టే సమయంలో పరిశుభ్రతను పాటిస్తూ ప్రతి రెండు గంటలకు ఒకసారి పాలు ఇవ్వాలని, కనీసం ఆరు నెలల పాటైనా శిశువుకు తల్లిపాలు తాగిస్తే రోగ నిరోధకశక్తి పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జి ఎం ఎస్ కే సలోమి, రాగ సుధా, ఏఎన్ఎం శకుంతల, ఆశా వర్కర్ అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సదరం సర్టిఫికెట్లు

విశాలాంధ్ర- ఉంగుటూరు :అర్హులైన వారందరికి సదరం సర్టిఫికెట్లు ప్రభుత్వం ఇస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం ఉంగుటూరు మండలం చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక సదరం క్యాంపును ఎమ్మెల్యే ప్రారంభించారు. శారీరక వైకల్యం (లోకోమోటార్) పెన్షన్ల వెరిఫికేషన్ పరిశీలించారు. అర్హులైన వారందరికి సదరం సర్టిఫికెట్ జారీ చేయాలని వైద్యాధికారులకు ఆదేశాలిచ్చారు. అనంతరం వెరిఫికేషన్ కోసం వచ్చిన వైకల్యం కలిగిన ప్రతి ఒక్కరితో ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత, ఎంపీడీవో మనోజ్, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కలిదిండి వర్మ, శ్రావణ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు జాతీయ రహదారి వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. నారాయణపురం నుండి ఉంగుటూరు వస్తుండగా వెనకనుంచి గుర్తుతెలియని కారు ఢీకొన్నట్లు తెలిసింది. గాయపడిన యువకుడు ఉంగుటూరుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతనిని హైవే అంబులెన్సులో తాడేపల్లి గూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలి

విశాలాంధ్ర-నరసాపురం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావాలని డాక్టర్ బళ్ళ మురళి పిలుపునిచ్చారు. నరసాపురం మండలంలో సారవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నరసాపురం తులసీ హాస్పటల్ రూ.50 వేలు తో నిర్మించిన సైకిల్ స్టాండ్ షెడ్ ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని ఎం. బాల నాగమణి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మురళి మాట్లాడారు. విద్యార్థులు మానసికంగా, శారీరకంగా బలంగా ఉండాలని ఆకాంక్షించారు. విద్య మానసిక వికాసం ఇస్తుందని, ఆటలు-వ్యాయామం శారీరక ఆరోగ్యాన్ని స్తున్నాయన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ, సినిమా వంటి వాటికి బానిసలు కావొద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చక్కని విద్య అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళికి పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎస్.ఎం.సి. ఛైర్మన్ గన్నాబత్తుల వెంకటేశ్వరరావు, ఎస్.ఎం.సి. వైస్ ఛైర్మన్ కడలి పార్వతి, మెంబర్ గన్నాబత్తుల దుర్గా ప్రసాద్, కడలి రాంబాబు, ఎస్. విజయానందరాజు తదితరులు పాల్గొన్నారు.

స.హ.చట్టం-2005 శక్తివంతమైన ఆయుధం

ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ నూకరాజు

విశాలాంధ్ర -భీమవరం: స.హ.చట్టం-2005 ద్వారా పౌరులు అడిగిన ఎటువంటి సమాచారం అయినా ఇవ్వాలని, లేనిపక్షంలో నేరస్తులవుతారని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ వై.నూకరాజు అన్నారు. స.హ. చట్టం-2005 ఆవశ్యకత, ప్రయోజనాలు, ప్రాముఖ్యతపై భీమవరం కార్యాలయంలో సిబ్బందికి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రజలకు ప్రభుత్వ శాఖల నుండి సమాచారం పొందే హక్కును కల్పిస్తుందన్నారు. ఇది పారదర్శకత, నైతికత, జవాబు దారీతనాన్ని పెంపొందించేందుకు ఒక శక్తివంతమైన సాధనంగా పనిచేస్తుందన్నారు. ఏ శాఖలోనైనా అధికారికంగా దరఖాస్తు చేయడం ద్వారా సమాచారాన్ని లిఖితపూర్వకంగా లేదా ఆన్‌లైన్‌లో సంబంధిత శాఖ సమాచార అధికారికి దరఖాస్తు పంపవచ్చున్నారు. సాధారణంగా 30 రోజుల్లోగా, అత్యవసర సందర్భాల్లో 48 గంటల్లోపు సమాచారం అందించాల్సిన బాధ్యత సమాచార అధికారిపై ఉందని ఆయన పేర్కొన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో ఒక శక్తివంతమైన ఆయుధంగా పనిచేస్తుందని, ప్రతి ఉద్యోగి ఈ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సమయానికి ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయకూడదని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వసతుల లేమిలో కాలనీవాసులు

విశాలాంధ్ర -నూజివీడు :గత ప్రభుత్వ హయాంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసిన నివేశన స్థలాలలో నిర్మితమైన కాలనీలకు మౌలిక వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ పేరుతో నూజివీడు పట్టణం లోని ప్రజల కోసం మండలంలోని అన్నవరం పరిధిలో స్థల సేకరణ చేసి నివేశన స్థలాలు, గృహాలను మంజూరు చేశారు. ఆ కాలనీలో స్థలాలు పొందిన లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టి కొందరు నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం గడిచినప్పటికీ సరైన మౌలిక వసతులు కల్పించలేకపోవడంతో ఇక్కడ నివాసముంటున్న ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ కాలనీలో సరైన రహదారి వసతులు లేవు. విద్యుత్ పలు ఉన్నప్పటికీ అవి వెలగడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు నూజివీడు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందించి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను గురించి విన్నవించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరినప్పటికీ ఏ అధికారి కూడా తమ కాలనీ వైపు చూసింది లేదని

కాలనీవాసులు వాపోతున్నారు.

మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం : సీపీఐ

కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి నిమ్మగడ్డ నరసింహం కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ గత నెల 28వ తేదీన సీపీఐ నేతృత్వంలో ప్రజలతో కలిసి సమస్యలను వివరించామని అయినా నేటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరమన్నారు. అధికారులు వెంటనే సమస్యలను పరిష్కరించకపోతే సీపీఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

తల్లిపాలు దివ్య ఔషధం

విశాలాంధ్ర -భీమవరం: ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు -2025 సందర్భంగా బుధవారం కాస్మోపాలిటన్ క్లబ్ ఫంక్షన్ హాల్లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, ఇన్‌చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పాల్గొన్నారు. జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రార్థనాగీతంతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పిఏసి చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆగస్టు ఒకటో తారీకు నుంచి ఏడో తేదీ వరకు ఈ వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. తల్లిపాలకు మద్దతుని ఇచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించవలసిన ప్రాధాన్యత ఎంతైనా ఉందన్నారు. ప్రతి తల్లి గర్భం దాల్చిన నాటి నుండి రెండు పూటలు స్వచ్ఛమైన గేదె, ఆవు పాలను తాగినట్లయితే ఆ తల్లి ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఇన్‌చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకతను ప్రజలలోకి తీసుకెళ్లాలన్నారు. తల్లిపాలకు ఉన్న ఆవశ్యకతలో మొదటి గంట గోల్డెన్ అవర్ అని, ఫస్ట్ టీకా పిల్లవాడికి ఇచ్చేది తల్లిపాలతోనేనన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే పాలు ఇవ్వడం చాలా ముఖ్యమని ఒక్క చుక్క కూడా వదలకుండా పిల్లలకు ఇస్తే ఖచ్చితంగా వాళ్ళ బ్రెయిన్, శక్తి కచ్చితంగా పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు వివిధ రకాల పండ్లను శాసనసభ్యులు, ఇంచార్జ్ కలెక్టర్ అందించారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా వాటి ఉపయోగాలు తెలిపే సమాచారం గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, డిఐఓ డాక్టర్ దేవ సుధా లక్ష్మి, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, రామలింగ రాజు, మెంటే పార్థసారథి, సుశేషన ఫౌండేషన్ ప్రతినిధులు రామ్ మాధవ్, మహేష్, సిడిపిఒలు, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాంప్రసాద్

విశాలాంధ్ర -భీమవరం: ఈ నెల 19, 20వ తేదీల్లో తణుకులో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ పశ్చిమగోదావరి జిల్లా మహాసభలు ప్రజా ఉద్యమాలకు గీటు రాయి కావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.సీతారాం ప్రసాద్ అన్నారు. బుధవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో భీమవరం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల కరపత్రాన్ని నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1925లో కాన్పూర్లో ఆవిర్భవించిన సీపీఐ గత వందేళ్ళుగా ప్రజా ఉద్యమా లకు భారతదేశంలో వేదికగా స్ఫూర్తిని నింపిందన్నారు. నాటి నుండి పాలకులవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతూ కార్మికులకు ప్రజలకు రక్షణగా నిలిచిందన్నారు. ఈ వందేళ్ల కాలంలో బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల సమస్యలపైన నిరంతరం పోరాటం చేసిందన్నారు. కేంద్ర, పార్టీ జిల్లా మహాసభల్లో మొదటి రోజు భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, రెండవ రోజు ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ మహాసభలు జయప్రదం చేయడానికి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు . కార్యక్రమంలో నాగిడి శాంతమూర్తి, చాన్ భాష, కనుమూరి వెంకటపతి రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచాన్నే మార్చేసిన ఇంటర్నెట్

విశాలాంధ్ర -భీమవరం: మూడు దశాబ్దాల్లోనే ప్రపంచాన్ని మార్చివేసిన ఘనత ఇంటర్నెట్ కే దక్కిందని డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.అంజన్ కుమార్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో డిఎన్నార్ కళాశాలలో బుధవారం వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ) ఇంటర్నెట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన రోజును పురస్కరించుకుని నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1989లో సేరన్‌లో ఉన్నప్పుడు వెబ్ ను ఆంగ్ల కంప్యూటర్ శాస్త్రవేత్త టిమ్ బెర్నర్స్‌లీ కనిపెట్టారని తెలిపారు. 1991లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారని, ఇది యూనివర్సల్ లింక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ గా భావించబడిందన్నారు. భారత్‌లో ఇంటర్నెట్ యూజర్ల సంఖ్య గణనీయంగా పెరుగు తోందని, ప్రస్తుతం దేశంలో సుమారు 829 మిలియన్ల యూజర్లు ఇంటర్నెట్ కనెక్షన్లను కలిగి ఉన్నారన్నారు. నిర్వాహకులు చెరుకు వాడ రంగసాయి మాట్లాడుతూ భావితరాలు విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకుని సరికొత్త పరిశోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.హెచ్.వర్మ, ఈసిఈ హెచ్ డాక్టర్ కే.శేఖర్ బాబు, లైబ్రేరియన్ ఎం. శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాశక్తిని బహిష్కరిస్తాం-ఫ్యాప్టో

విశాలాంధ్ర -భీమవరం: ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి పాఠశాల విద్యాశాఖ ప్రవేశపెట్టిన విద్యాశక్తి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నట్లు పశ్చిమ గోదావరి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ విజయరామరాజు, సెక్రటరీ జనరల్ జి.ప్రకాశం తెలిపారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణకు బుధవారం మెమోరాండం అందచేశారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు మాట్లాడుతూ విద్యా శక్తి కార్యక్రమం ఐచ్ఛికం మాత్రమే గాని నిర్బంధం కాదని తెలియపరిచినప్పటికి కొంతమంది అధికారులు తప్పకుండా చేయాలని నిర్బంధంగా చేయాలని చెబుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కో చైర్మన్ సాయి వర్మ, ఎన్. శ్రీనివాస్, డిప్యూటీ సెక్రటరీ జనరల్ రమణ, కోశాధికారి పట్టాభి రామయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గోవులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు

విశాలాంధ్ర -కైకలూరు: గోవులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు తీసుకుంటామని శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం రోడ్లపై గోవులు సంచరించడాన్ని పరిశీలించిన అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి గోవులను రోడ్లపై సంచరించకుండా యజమానులతో మాట్లాడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కామి నేని శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్లపై గోవులు సంచరించడం వలన అనేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల గోవులు అడ్డుగా రావటం వలన ఇద్దరు యువకులు మరణించడం బాధాకరం అన్నారు. రోడ్లపై సంచరించే గోవులను రైతు బజార్ ఎదురుగా ఉన్న బందెల దొడ్డిలో పెడతామని, సంబంధిత యజమానులు తమ గోవులను రూ.1000 జరిమానా చెల్లించి ఇంటికి తీసుకువెళ్లాలని తెలిపారు. మరోసారి రోడ్లపై విడిచిపెడితే రెండోసారి గోశాలకు తరలిస్తామని హెచ్చరించారు. దీనికి గో రక్షణ కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. కమిటీ సభ్యులుగా కైకలూరు ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, కైకలూరు సర్పంచ్ కె.వి.ఎన్.ఎం నాయుడు, మానవతా సేవా సంస్థ సభ్యులు కొండ్రెడ్డి సత్యనారా యణ ఆధ్వర్యంలో ఈ కమిటీ పని చేస్తుందన్నారు. కమిటీతో పాటు పంచాయతీ, పోలీసు, ప్రస్తుత సంవర్ధక శాఖ సిబ్బంది అందరూ కలిసి సమన్వయంతో బాధ్యత తీసుకొని పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమంగా చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోండి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-ఏలూరు: జంగారెడ్డిగూడెం మండల పరిధిలోని మార్కండేయ పురం గ్రామ సమీపంలో పంచాయతీరాజ్ శాఖ రహదారి పక్కన ఉన్న పెద్ద పెద్ద వృక్షాలను కొందరు అక్రమంగా నరికి ట్రాక్టర్లపై తరలిస్తున్నారని వారిపై కఠిన చర్యలు

తీసుకోవాలని సీపీఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణరాజు, సహాయ కార్యదర్శి సుంకర రాధాకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జంగారెడ్డి గూడెంకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు.చెట్లు నాటండి, పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ ఒకవైపు ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి చెట్లు నాటే కార్యక్రమం చేపడుతుంటే, పూర్వీకులు వేసిన పెద్ద పెద్ద వృక్షాలు పాదచారులకు, వాహనదారులకు నీడనిస్తున్నాయి. ఆ చెట్ల నీడన అనేకమంది సేదతీరుతున్నారు.వాటిపై కన్నేసిన అక్రమార్కులు అక్రమంగా నరికి గుట్టుచప్పుడు కాకుండా ట్రాక్టర్లపై తరలిస్తున్నారు. బుధవారం ఏపీ 39 టి.ఎల్ 4126 ట్రక్కులో అక్రమ రవాణా దారులు కలపను తరలిస్తుండగా సిపిఐ సహాయ కార్యదర్శి సుంకర రాధాకృష్ణ అడ్డగించగా ట్రాక్టర్ తో పారిపోవడం జరిగింది. ఈ విషయమై జంగారెడ్డిగూడెం పంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి అండర్ - 22 క్రీడా పోటీలు

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలపై ఈనెల 29న హాకి లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రంలో 10 క్రీడాంశల్లో అండర్ -22 పోటీలు నిర్వహిస్తున్నట్లు డిస్ట్రిక్ స్పోర్ట్స్ డెవలప్ మెంట్ ఆఫీసర్ రాజేష్ తెలిపారు. అథ్లటిక్స్, ఆర్చరీ, బాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, హాకి,కబడ్డి, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ విభాగాల్లో పురుషులు, మహిళలకు ఆగష్టు 10 వరకు జిల్లా స్థాయిలో, ఆగష్టు 11 నుండి 14 వరకు జోనల్ స్థాయి లోనూ, ఆగష్టు 16 నుండి 20 వరకు రాష్ట్రస్థాయిలో జరుగుతా యన్నారు. అండర్ -19 బ్యాడ్మింటన్ పోటీలు ఈ నెల 10 నుంచి జరుగుతాయని తెలిపారు. 14 ఏళ్ల నుంచి 22 ఏళ్ల వయసు గలవారు అర్హులని, మరిన్న వివరాలకు 85000 64372 సంప్రదించాలని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఈ పోటీల్లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

9న టూల్ డౌన్ : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-ఏలూరు: ఈనెల తొమ్మిదవ తేదీన క్విట్ ఇండియా దినోత్సవం రోజున టూల్ డౌన్ కార్యక్రమం చేపట్టి నిరసన తెలుపుతున్నట్టు ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక కాశీ విశ్వేశ్వర కళ్యాణ మండపంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం యూనియన్ అధ్యక్షులు యలగాడ దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీనివాస్ డాంగే, శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్న

దన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని విమర్శిం చారు. పురపాలక సంఘాలలో, నగరపాలక సంస్థలలో, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగ సిబ్బందిని రెగ్యులర్ చేస్తామని కూటమి నాయకులు ఇచ్చిన హామీని విస్మరించారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ లను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 9వ తేదీన క్విట్ ఇండియా దినోత్సవం రోజున టూల్ డౌన్ కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. టూల్ డౌన్ కార్యక్రమంలో ఏలూరు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది పాల్గొనాలని వారు కోరారు. రెగ్యులర్ సిబ్బందికి బకాయి పడ్డ సరెండర్ లీవులు, పెండింగ్ డిఏలు, 11వ పిఆర్సి బకాయిలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో బి కే ఎం యు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా నాయకులు పి.కిషోర్, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి. నారాయణ రావు, ఎస్. శ్రీనివాస్, డి. వెంకటేశ్వరరావు, డి.అప్పారావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డికార్ల నాగబాబు,యూనియన్ నాయకులు బంగారు దుర్గాప్రసాద్, గోవాడ మల్లేశ్వరరావు, ఏ ప్రసాద్, మాడుగుల జగదీష్,బట్టు నాగబాబు,గండి గవరాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువంతా చెత్త

- ధర్మాజీగూడెం పంచాయతీలో జరుగుతున్న పరిణామాలపై ప్రజల్లో వ్యతిరేకత
- ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలని ప్రజల వినతి

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీ గూడెంలోని వందల ఎకరాలకు సాగు నీరుఅందించే ఎర్ర చెరువును చెత్తతో నింపేస్తున్నారు. దీంతో చెరువు ప్రమా దంలో పడింది.మేజర్ పంచాయతీ ధర్మాజీగూడెంలో చెత్త అధికంగా ఉంటుంది. ఈ చెత్తను నిలువ చేసేందుకు డంపింగ్ యార్డు నిర్మిం చారు. యార్డులో చెత్తను వేయకుండా చెరువును చెత్త వేయటానికి వినియో గిస్తున్నారు. దీంతో రైతులు,ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో చెత్త నిల్వలు ఉండకూడ దని తడి,పొడి చెత్తను ప్రతిరోజు తీసివేయాలని అధికారులు ఆదేశాలు ఇచ్చినప్పటికీ పంచాయతీ స్థాయిలో దీన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. సేకరిస్తున్న చెత్తను డంపింగ్ యార్డులో వేయకుండా చెరువులో వేయటం వల్ల రైతులకు తీవ్ర నష్టం కలిగే ప్రమాదం నెలకొంది. ఇప్పటికే ఈ చెరువులో మట్టి అక్రమంగా తవ్వటం వల్ల గోతులు పడి ప్రమాద కరంగా మారింది. గోతులలో ఉన్న నీరు తూముల ద్వారా వెళ్లేందుకు అవకాశం లేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితి ఇలా ఉంటే ఇప్పుడు చెత్తను వేయటం వల్ల చెరువు పరిస్థితి మారిపోయింది. చెత్తను వేసే చెరువు పక్క నుంచి సిమెంట్ రహదారి ఉంది. ఈ రహదారి పంటపొలా ల్లోకి, స్మశాన వాటికకు వెళ్లేందుకు ఉపయోగంగా ఉంది. చెత్త వేయటం వల్ల ఇప్పుడు ఈ మార్గం మూసుకు పోతుంది. రాకపోక లకు తీవ్ర అంతరాయం కలుగు తుంది. నివాసాల మధ్యన భారీగా చెత్తను వేయటం వల్ల అంటు వ్యాధులు ప్రబలు తున్నాయని ప్రజలు భయాందో ళన చెందు తున్నారు. పంచాయతీ స్థాయి అధికారులకు చెత్త ఈ ప్రాంతంలో వేయవద్దని మండల స్థాయి అధికారులు సూచించినప్పటికీ వీరు మాటను ఏమాత్రం లెక్క చేయటం లేదనే చర్చ కొనసాగుతోంది. చెత్తను డంపింగ్ యార్డులో వేయటం వల్ల నెలవారీ సేంద్రియ ఎరువులు తయారు చేసే అవకాశం ఉంది. దీనివల్ల పంచాయతీకి ప్రతినెల వేలాది రూపాయల ఆదాయం వస్తుంది. కానీ స్థానిక అధికారులు ఇదేమి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారి అనురాధ కొన్ని రోజుల క్రితం గ్రామంలో పర్యటించి డంపింగ్ యార్డును పరిశీలించారు. చెత్తను డంపింగ్ యార్డులో వెయ్యాలని ఆదేశించినా జిల్లా అధికారి ఆదేశాలు కూడా అమలు జరగటం లేదు. ఈ పంచాయ తీలో జరుగుతున్న పరిణామాల పట్ల ఉన్నతాధికారులకు పలువురు అనేక ఫిర్యాదులు చేశారు. చేసిన ఫిర్యాదులపై సరైన రీతిలో అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా ఉంది. ఈ పంచాయతీలో పనిచేసే కొందరు అధికారుల తీరు తీవ్ర విమర్శలకు దారితీస్తున్నది. చెత్తతో నిండిపోతున్న ఎర్ర చెరువును కాపాడకపోతే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటటమే కాక ఆయ కట్టు భూములకు నీరందని పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతు న్నారు. పంచాయతీలోని పరిస్థితులపై ఉన్నతాధి కారులు జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పొలం ఉన్న ప్రతి రైతు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ పొసారావు తెలిపారు. మండలం లోని పరింపూడి, రాజవరం గ్రామాలలో రైతు సేవా కేంద్రాల వద్ద నిర్వహించిన

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పంట నమోదు ప్రాధాన్యత గురించి వివరించారు. రైతులు రసాయన ఎరువులు వినియోగం తగ్గించి నానో యూరియా నానో డిఏపీలు, జీవన ఎరువుల వినియోగం పెంచాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని పొంగుటూరు అంగన్వాడి సెక్టార్ సూపర్వైజర్ అంబటి సరస్వతి పేర్కొన్నారు. మండలంలో ఏడు వాడాల పాలెం అంగన్వాడి కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించారు. ఈ సందర్భంగా సరస్వతి మాట్లాడుతూ ప్రసవమైన గంటలోపే బిడ్డకు తల్లి ముర్రిపాలు ఇవ్వాలని తెలిపారు. తల్లి బిడ్డకు ఇచ్చే పాలు మొట్టమొదటి టీకాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India

అస్సెట్ రికవరీ బ్రాంచ్
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్ - 500038.

స్వాధీనతా ప్రకటన

[రూల్ 8(1)] (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (సెకండ్) యాక్ట్ 2002 (యాక్ట్ నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్,** నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్ - 500038, తెలంగాణ వారి అధీకృత అధికారి అయిన క్రింది సంతకముదారు జారీ చేసిన **డిమాండ్ నోటీసు తేది : 15.05.2025** ప్రకారము **రుణగ్రహీత(లు)/కో-ఆబ్లిగెంట్/ హామీదారు(లు): మెస్సర్స్ కంఫర్ట్ హోమ్స్ ఇన్ (బెంగుళూర్) ప్రైవేట్ లిమిటెడ్, 2) శ్రీ ఎం. సాంబశివ రావు, 3) శ్రీ సతీష్ కుమార్ గూదరు, 4) శ్రీమతి నీలిమ గూదరు మరియు 5) శ్రీ ఎన్. రామ మోహన్ కుమార్** వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **రూ. 29,84,08,129.27 (రూపాయలు ఇరవై తొమ్మిది కోట్ల ఎనభై నాలుగు లక్షల ఎనిమిది వేల ఒక వంద ఇరవై తొమ్మిది మరియు పైసలు ఇరవై ఏడు మాత్రమే)**లను సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **02 ఆగస్టు, 2025**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవల్సిన బకాయి మొత్తం **తేది: 30.04.2025** నాటికి **రూ. 29,84,08,129.27 (రూపాయలు ఇరవై తొమ్మిది కోట్ల ఎనభై నాలుగు లక్షల ఎనిమిది వేల ఒక వంద ఇరవై తొమ్మిది మరియు పైసలు ఇరవై ఏడు మాత్రమే)** మరియు దానిపై భవిష్య వడ్డీ, ఖర్చులు క్రింద వర్తించును. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ :

తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి, పూర్వపు బాలానగర్ మండలం, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా, కూకట్‌పల్లి మండలం, జిహెచ్‌ఎంసి, కూకట్‌పల్లి గ్రామం, కెపిహెచ్‌బి కాలనీ, ఫేజ్-5 వద్ద గల 415.27 చ.గ.లు లేదా 347.20 చ.మీ.ల విస్తీర్ణం గల HIG-Ph V-1, HIG ఇ.నెం. M.C.K/H.H.No.15-31-1 గల గృహము యావదాస్తి. **సరిహద్దులు : ఉత్తరం:** ఇంటి నెం. 2-HIG, **దక్షిణం:** 33'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** 30'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 39.

తేది: **02.08.2025** — అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్

CHANGE OF NAME

I, KONISETTI MEENAMBIKA SUCHITHRA W/O KONISETTI RAJESH, D.NO: 12-40, Gajulavari street, GANAPAVARAM, W.G.Dt, AP. PIN-534198, I have Changed my name from **KONISEETI MEENAMBIKA SUCHITRA, (Old name)** to **KONISETTI MEENAMBIKA SUCHITHRA, (New name)** hence forth I am being called **KONISETTI MEENAMBIKA SUCHITHRA** for all purposes.

CHANGE OF NAME

I, KONISETTI VISHNUMURTY S/O KONISETTI VEERRARAJU, D.NO: 12-40,Gajulavari street, GANAPAVARAM, W.G.Dt, AP. Pin-534198, I have Changed my name from **KONISEETI VISHNU (Old name)** to **KONISETTI VISHNUMURTY, (New name)** hence forth I am being called **KONISETTI VISHNUMURTY** for all purposes.

CHANGE OF NAME

I, KONISETTI BHARATHI W/O KONISETTI VISHNUMURTY, D.NO: 12-40, Gajulavari street, GANAPAVARAM, W.G.Dt, AP. PIN-534198, I have changed my name from **KONISEETI BHARATHI (Old name)** to **KONISETTI BHARATHI, (New name)** hence forth I am being called **KONISETTI BHARATHI,** for all purposes.

CHANGE OF NAME

I, KONISETTI RAJESH S/O KONISETTI VISHNUMURTY, D.NO: 12-40, Gajulavari street, GANAPAVARAM, W.G.Dt, AP. PIN-534198, I have changed my name from **KONISEETI RAJESH, (Old name)** to **KONISETTI RAJESH, (New name)** hence forth I am being called **KONISETTI RAJESH,** for all purposes.

ప్రకృతి పరిరక్షణకు మియావాకి దోహదం : కలెక్టర్

విశాలాంధ్ర - రాజానగరం : ప్రకృతి పరిరక్షణకు మియావాకి విధానం దోహదపడుతుందని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మండల కేంద్రమైన రాజానగరంలో మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా రాజానగరం గ్రామ పంచాయితీలో యస్‌డబ్ల్యూపీసీ షెడ్ ఆవరణంలో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన అకిరా మియావాకి(తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలను పెంచే జపాన్ పద్ధతి) ప్లాంటేషన్ వర్మిఫారం పాండ్ వర్క్ యస్‌డబ్ల్యూపిసి షెడ్‌ను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.నాగ ఉమామహేశ్వరావుతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రశాంతి బుధవారం పరిశీలించారు. దీనిలో భాగంగా సందర్శకుల రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ తమ వివరాలు నమోదు చేసి అందర్నీ ఆశ్చర్యపరిచారు. జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ మియావాకీ పద్ధతి ద్వారా తక్కువ స్థలంలోనే ఎక్కువ మొక్కలు పెంచవచ్చన్నారు. ఈ విధానంలో పెంపకం వల్ల మొక్కలు అత్యంత త్వరితంగా పెరగడమే కాక దట్టంగా పచ్చదనంతో వనం మాదిరిగా కనిపిస్తుందన్నారు. వనరుల సంరక్షణ, అకిరా మియావాకి మొక్కల పెంపకం కోసం సరైన సమయంలో చర్యలు తీసుకోవడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా అకిరా మియావాకి మొక్కల పెంపకం ఒక విశిష్ట ఆలోచనామార్గమని పేర్కొన్నారు. నీటి నిల్వల సామర్థ్యం పెంచేలా పామ్ పాంట్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ విధానం అమలు లోనూ మరింత సమర్థతను తీసుకురావాలని, పరిధిని పెంచి నిర్వహణ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించారు. పొలం గట్లు వద్ద కూడా మొక్కల పెంపకం కోసం దృష్టి పెట్టాలని సూచించారు. రాజానగరం ప్రాంతంలో మొక్కల ఎదుగుదల తీరును పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అకిరా మియావాకి పద్ధతిలో మొత్తం 2,970 వివిధ జాతులు మొక్కలు నాటడం జరిగిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ ఎం నాగమల్లేశ్వరరావు, ఎంపీడీవో జె.ఏ.ఝాన్సీ రాణి, తహసిల్దార్ జి. అనంత లక్ష్మీ సత్యవతి దేవి, డిప్యూటి ఎంపిడివో వైవియన్. యస్.లక్ష్మి,ఎపివో యు.భ్రమరాంబ, ఎన్ఆర్ఈజిఎస్ ఈసి బాలరాజు పంచాయితీ కార్యదర్శి నిమ్మగంటి ప్రసాద్,పంచాయితీ సిబ్బంది,టెక్నికల్ అసిస్టెంట్స్, క్షేత్రసహాయకులు తదితరులు పాల్గొన్నారు.

పండ్లతోటల సస్యరక్షణతో అధికదిగుబడులు

విశాలాంధ్ర - గోపాలపురం : పండ్ల తోటలలో సస్యరక్షణ ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఉద్యానవన శాఖ అధికారి ఎన్ మల్లికార్జునరావు తెలిపారు. గోపాలపురంలోని ముప్పన రమణరెడ్డి జీడి మామిడి తోటలను జిల్లా ఉద్యాన అధికారి ఎన్ మల్లికార్జున రావుపరిశీలించారు. అనంతరం ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జీడి మామిడి, మామిడి తోటలలో సస్య రక్షణ చర్యలు గురించి తెలిపారు . ప్రతి రైతు జీడి మామిడి తోటలోని ఎండు కొమ్మలను, బాగా వయసు మీరిన కొమ్మలను, కాపు కాయని కొమ్మలను కత్తిరించి దానికి బోర్డ్ ఆఫ్ మిశ్రమాన్ని పూయాలని సూచించారు. అదేవిధంగా జీడి మామిడి తోటలో పురుగులు గురించి వాటి యొక్క నివారణ గురించి రైతులకు తెలియజేశారు. సేంద్రీయ ఎరువులు వాడటం వలన పంటలలో అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు. ప్రభుత్వం రైతులకు ఉద్యాన శాఖలో వివిధ రాయితీలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి ఉద్యాన శాఖ అధికారి జీ రమేష్ ముప్పన రమణారెడ్డి ఉద్యాన శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

విశాలాంధ్ర - తాళ్లపూడి: తాళ్లపూడి మండలం మలకపల్లిలో ప్లాస్టిక్ నిషేధంపై జిల్లా గ్రామ పంచాయతీ అధికారి శాంతామణి అవగాహన కల్పిస్తూ గ్రామంలో పర్యటించారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ, ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు నిషేధం గురించి వివిధ దుకాణాలను లు చెక్ చేసారు. ప్లాస్టిక్ వాడవద్దని షాపుల వారికి హెచ్చరించారు. చట్ట రీత్యా కఠిన చర్యలుంటాయని, అధిక మొత్తం లో జరిమానా విధిస్తామని ఆమె ప్రజలకు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారితో పాటు స్థానిక గ్రామ కార్యదర్శి కామేశ్వరి సచివాలయ సిబ్బంది వున్నారు.

తల్లి పాల వారోత్సవాలు

విశాలాంధ్ర -తాళ్లపూడి : ఐసిడిఎస్ ఆధ్వర్యం లో తాళ్లపూడి మండలంలోని తాళ్లపూడి మలకపల్లి సెక్టార్లలో అంగన్వాడీ సెంటర్లలో సూపరవైజర్లు భాగ్యకుమారి, భానుమతిలు పర్యవేక్షణలో ఐదు రోజులుగా తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు పలు సూచనలు చేసారు. దీనిలో భాగంగా బుధవారం తాళ్ళపూడి మండలం ప్రక్కిలంకలో జరిగిన ఈ కార్యక్రమానికి వైద్య ఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు. బిడ్డకు తల్లి పాలు కంటే ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం మరేమీ లేదని టీచర్లు తెలిపారు. ఆయాలు టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

కార్యకర్తలే టీడీపీకి బలం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-దేవరపల్లి: తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు బలమని గోపాలపురం నియోజవర్గఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుఅన్నారు దేవరపల్లిలో సుపరిపాలనలో తొలివాడు కార్యక్రమంలో భాగంగా దేవరపల్లి మండలంలో తొలి అడుగు నూరు శాతం పూర్తి చేసుకుని రాష్ట్రంలో ఎనిమిదవస్థానంలో నిలిచింది ఈ తొలి అడుగు కార్యక్రమం బహిరంగ సభ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని బ్రహ్మరథం పట్టారు. ఈ ర్యాలీ దేవరపల్లి కరుటూరి ఫంక్షన్ హాల్ నుంచి కాకర్ల ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ కేరళ డప్పు వాయిద్యాలతో బాణ సంచాలతో తీన్మార్ డబ్బులతోపాద యాత్ర సాగింది. దేవరపల్లిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం దేవరపల్లి బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఏ పార్టీలోనైనా నాయకులు కార్యకర్తలు మారుతూ ఉంటారని కానీ తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు అంకిత భావంతో పార్టీకి నిలబడి పార్టీ విజయానికి కృషి చేస్తారని అన్నారు. టిడిపి పార్టీకి అందరం డలు కార్యకర్తలేనన్నారు. గత వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో అవినీతి అరాచక పాలన విధ్వంసం వలన రాష్ట్రం అధోగతి పాల్ అయిందన్నారు. రాష్ట్రంలో ఎన్ని ఒడిదుడుకులు ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు సమర్థపాలన, అభివృద్ధితో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. 24 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి రావడానికి టిడిపి జనసేన బిజెపి చేసిన కృషితో 164 సీట్లుతో విజయం సాధించడం జరిగిందన్నారు. గోపాలపురం నియోజవర్గంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ స్క్రీన్‌పై వివరించారు. అనంతరం అలాగే గోపాలపురం నియోజకవర్గం లో ఏడాది పాలన లో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ను నాయకులు కార్యకర్తలు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గోపాలపుర ఏఎంసీ చైర్మన్ యదనపూడి బ్రహ్మారాజు దేవరపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అండ్ అ నిల్ టిడిపి నాయకులు గన్నమని హరికృష్ణ సుంకర దుర్గారావు కోయిలమూడి చినబాబు కోయిలమూడి సుధారాణి గద్దె సుబ్రమణ్యం ఉప్పులూరి రాంబాబు యాగంటి వెంకటేశ్వరరావు పెనుమత్స సుబ్బరాజు బల్ల సూరి చక్రం కాటు భీమరాజు నల్లజర్ల మండల టిడిపి అధ్యక్షుడు టి సత్యనారాయణ గోపాలపురం మండల అధ్యక్షుడు కొర్లపాటి రాము ద్వారకా తిరుమల మండలం టిడిపి అధ్యక్షుడు ఎల్ సత్యనారాయణ గోపాలపురం ఏం సి డైరెక్టర్ బిక్కన నాగరాజు ఎం అమరావతి బి ఇందిరా గోపాలపురం 15 గ్రామ పంచాయతీల గ్రామ టిడిపి అధ్యక్షు లు పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

డిఫాల్టర్లకు సొసైటీ త్రిమెన్ కమిటీలో స్థానం లేదు



విశాలాంధ్ర - సీతానగరం: సొసైటీ త్రిమెన్ కమిటీలో డిఫాల్టర్లకు (సొసైటీ నుండి తీసుకున్న రుణం తిరిగి సకాలంలో చెల్లించని వ్యక్తి)స్థానం లేదని సొసైటీ డిప్యూటీ రిజిస్ట్రార్ (డిఆర్)కనకదుర్గా రెడ్డి అన్నారు. మండలంలోని వెదుళ్లపల్లి గ్రామంలో సొసైటీ కి రైతులు తాళం వేసారంటూ విశాలాంధ్ర పత్రికలో ప్రచురితమైన వార్తకు సొసైటీ అధికారులు బుధవారం స్పందించారు. దీనిలో భాగంగా రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరితో పాటు సొసైటీ డిఆర్ కనకదుర్గా రెడ్డి కలిసి వెదుళ్లపల్లి సొసైటీకి చేరుకొని రైతుల ఆందోళన గురించి అడిగి అనేక విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ డిఫాల్టర్లకు త్రిమెన్ కమిటీలో స్థానం లేదనీ స్పష్టం చేశారు .వెదుళ్లపల్లి సొసైటీలో ఒక కోటి 30 లక్షల రూపాయలు అవినీతి జరగడం వాస్తవమన్నారు. దీనిలో ఇప్పటి వరకూ 60 లక్షల రూపాయల రికవరీ చేయడం జరిగిందన్నారు. సొసైటీ డిఫాల్టర్లకు త్రిమెన్ కమిటీలో స్థానం లేదు అని తేల్చి చెప్పారు. అలాగే సస్పెండ్ అయినా ఉద్యోగులు ఇచ్చే ఏ విధమైన సిఫార్సు లేఖలు చెల్లవనీ చెప్పారు. దీనితో పాటు ఆగస్టు నెల చివరకు రైతులకు రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీతో పాటు రాబోయే రోజుల్లో వెదుళ్లపల్లి సొసైటీకి పూర్వ వైభవం తీసుకొని వస్తామని చెప్పారు. దీనిపై రైతులు రాత పూర్వక హామీ కోరడంతో డిఆర్ పై విషయాలను లిఖిత పూర్వక హామీ ఇవ్వడం జరిగింది. దీనితో రైతులు రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గెద్దం తిమ్మరావు, కొత్తపల్లి దోసాలరావు, బిక్కిన సతీష్, ఎమ్ సోమరాజు, పెందుర్తి రాజా, ఆచంట రఘురామ్, బొలుసు సత్యనారాయణ తదితర రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్ Visalandhra EFFECT

రక్త దాతలే.. ప్రాణదాతలు...

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం బుర్రిలంక గ్రామంలో రూరల్ వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు కొత్తపల్లి శివాజీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి దివంగత జక్కంపూడి రామ్మోహన్‌రావు 72వ జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. కొత్తపల్లి సోదరులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 110 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, పార్లమెంటరీ ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ లు మాట్లాడుతూ రక్త దాతలు అందరూ ప్రాణదాతలతో సమానమని, జక్కంపూడి జయంతి సందర్భంగా ప్రతి ఏటా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న కొత్తపల్లి సోదరులు మూర్తి, శివాజీ అభినంద నీయులన్నారు. బుర్రిలంక గ్రామం రక్త దాన శిబిరాలకు, రక్త దాతలకు నిలయంగా మారిందని, నేటి యువత బుర్రిలంక గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చందన నాగేశ్వర్, ఆకుల వీర్రాజు, గిరజాల బాబు, వై. స్టాలిన్, సాపిరెడ్డి సూరిబాబు, తాడాల చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు రామ్మోహనరావు

విశాలాంధ్ర - కడియం : దివంగత నేత,రాష్ట్ర మాజీ మంత్రివర్యులు జక్కంపూడి రామ్మోహనరావు ఆశయాల సాధనకు తాము అంతా కృషి చేస్తామని కడియం మండలం, జేగురుపాడు సర్పంచ్ వై సతీష్ చంద్ర స్టాలిన్ అన్నారు. బుధవారం జక్కంపూడి రామ్మోహనరావు జయంతి పురస్కరించుకుని గ్రామంలో నిర్వహించిన వేడుకలో స్టాలిన్ పాల్గొన్నారు. గ్రామంలో వేపచెట్టు సెంటరు దగ్గర జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి స్టాలిన్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ సభ్యులు ఆకుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి వీర శివాజీ, పాలపర్తి ప్రకాష్ కుమార్ (పండు), పుట్టా బుజ్జి, బుడ్డిగ లక్ష్మణరావు, మారిశెట్టి నాగన్న, వెలుపల్లి సుబ్రహ్మణ్యం, బోనం రవికుమార్,శాకా కిరణ్, మోటుక మునియ్య పాల్గొన్నారు.

తల్లిపాలు వారోత్సవాలు

విశాలాంధ్ర - సీతానగరం: తల్లిపాలు శిశువుకి అమృతంతో సమానం అంటూ ముగ్గుళ్ళ గ్రామంలో తల్లి పాలు వారోత్సవాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఎమ్ ఎల్ ఎచ్ వి పావని ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ వారోత్సవాల్లో ముఖ్య ఉద్దేశ్యం బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం. అమ్మపాలు అమృతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడ తాయన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పాలు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయి. తల్లి పాలల్లో వివిధ రకాల పోషకాలు పుష్కలంగా ఉంటాయన్నారు. ఈ పాలు శిశువు పెరుగుదలకు ఎంతగానో ఉపకరించడంతో పాటు శిశువుకు అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు. ఏ ఎన్ ఎమ్ కృష్ణ వేణి, ఆశ వర్కర్ మరియమ్మ, మాధవి. సుకన్య, అంగన్వాడీ సుబ్బలక్ష్మి, వెంకటలక్ష్మి, రోహిణి. రత్నకుమారి, తల్లులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని క్లినిక్‌లపై సస్పెన్షన్‌కు కలెక్టర్ ఆదేశాలు

విశాలాంధ్ర - కాకినాడ : డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, మరియు డిస్ట్రిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ జిల్లా స్థాయి పీసీ, పీఎన్‌డీటీ సమన్వయ కమిటీ సమావేశం కలెక్టరేట్ కోర్టు హాలులో బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సృష్టి ఐవిఎఫ్ సెంటర్ హైదరాబాదు సంస్థకు కాకినాడ బ్రాంచిగా, డా పి నమ్రత డైరెక్టర్‌గా కాకినాడలో నిర్వహిస్తున్న యువిస్ విమెన్ & ఫెర్టిలిటి క్లినిక్ కార్యకలాపాలపై కమిటీ సమీక్షించింది. కాకినాడ డైరి ఫారం సెంటర్‌కు చెందిన దంపతులు ఈ క్లినిక్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా ఐవిఎఫ్ చికిత్స చేస్తామని తమ నుంచి రూ.6,00,000 మొత్తం వసులు చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, కాకినాడ వారికీ పిర్యాదు చేయగా జిల్లా కలెక్టరు వారి ఆదేశాల మేరకు జిల్లా స్థాయి కమిటీ ద్వారా విచారణ చేపట్టామని డిఎంహెచ్ తెలిపారు. ఈ మేరకు చేపట్టిన తనిఖీలకు సదరు ఫెర్టిలిటీ క్లినిక్ అందుబాటులో లేకుండా మూసి ఉందని, జారీ చేసిన షోకాజ్ నోటీసులకు సమాధానం ఇవ్వలేదని డియంహెచ్ఓ జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. ఈ సంస్థ ఏఆర్‌టి, సరోగసి చట్టం క్రింద రిజిస్ట్రేషన్ పొందలేదని డిఎంహెచ్ఓ తెలిపారు. డిస్ట్రిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ తనిఖీలకు అందుబాటు లో లేకపోవడం, నోటీసులకు స్పందించక పోవడం, సరైన రిజిస్ట్రేషన్లు పొందని కారణంగా యువిస్ విమెన్ & ఫెర్టిలిటి క్లినిక్ పిసిపిఎన్‌డి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ మరియు APPMCE రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లను 8 వారాల పాటు సస్పెన్షన్ చేసి తదుపరి చర్యలు చేపట్టాలని కమిటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఏఆర్‌టి (అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీస్), సరోగసీ మరియు పిసిపిఎన్ డిటి యాక్ట్‌ను పటిష్టంగా అమలు చేయడంతో పాటు తప్పనిసరిగా జిల్లా అప్రొప్రియేట్ ఆథారిటీ వద్ద నమోదు పొంది చట్టంలోని సూచనలను ఆసుపత్రులు ఖచ్చితంగా పాటించాలని, లేని పక్షంలో జరిమానా, జైలు శిక్ష ఎదుర్కొనవలసి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ఏ ఆసుపత్రి గాని, డయాగ్నోస్టిక్ సెంటర్‌లు, రిజిస్టర్ కాకుండా ఎఆర్‌టి, సరోగసీ పిసిపిఎన్ డిటి యాక్ట్ కేంద్రాలను నిర్వహించిన యడల చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని అని ఆయన తెలియజేసినారు. కాకినాడ జిల్లాలో రిజిస్ట్రేషన్ కాకుండా కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు గమనించిన వారు జిల్లా పిసిపిఎన్ డిటి యాక్ట్ టోల్ ఫ్రీ నెంబర్ : 1800 425 3365, వాట్సాప్ 9494113365కు తెలపాలని కలెక్టర్ కోరారు. (ఐయుఐ) ప్రొసీజర్‌లు కూడా ఎఆర్‌టి యాక్ట్ 2021 లెవెల్1లోకి వస్తాయని, కావున సంబంధిత యజమాన్యాలు, ఈ ప్రొసీజర్‌లను రిజిస్టర్ కాకుండా నిర్వహిస్తే శిక్షార్హులని తెలిపారు. గూగుల్, వాట్స్ యాప్, టెలిగ్రామ్, పోస్టర్‌లు, యూ ట్యూబ్, పామ్ ప్లేట్స్, గోడ పత్రికలు, హోర్డింగ్‌లు ద్వారా ఎఆర్‌టి, సరోగసీ రిజిస్టర్ కానీ సెంటర్‌లు ప్రకటనలు ఇవ్వడం చట్ట రీత్యా నిషేధమని, అలా ప్రకటనలు ఇచ్చిన వారిపై ఎఆర్‌టి, సరోగసీ చట్టం ప్రకారం చర్యలు తీసుకొవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేసారు. కాకినాడ జిల్లాలోని ఎఆర్‌టి, సరోగసీ మరియు పిసిపిఎన్ డిటి యాక్ట్‌కి సంబందించిన ఆసుపత్రుల యజమాన్యం, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలను, ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

సుపరిపాలన విజయవంతం చేయండి

విశాలాంధ్ర - గోపాలపురం : గురువారం జరిగే టీడీపీ కూటమి ప్రభుత్వ ఏడాది సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి శ్రీరామచంద్రమూర్తి రాము పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం స్థానిక ఏఎంసీ కార్యాలయము నందు పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ గురువారం జరిగే ఈ ఏడాది పండుగ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ భాగస్వాములైన బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థాయి నుంచి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టీడీపీ మండల స్థాయి నాయకులు బూత్ లెవెల్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జిలు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలను సమయ పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, యూనిట్ ఇంచార్జ్ కాకర్ల జగదీష్ సీనియర్ టీడీపీ నాయకులు విల్లూరి రాంబాబు, పరిమి జగదీష్, జస్ట్ శ్రీనివాసరావు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు జేష్ట శ్రీధర్, కొడవటి వెంకటేశ్వరరావు, మద్దిపాటి రమేష్, వేముల నాగరాజు, పిన్నమనేని నాగేంద్ర, బొల్లారెడ్డి చంద్రశేఖర్, గుండు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ముద్రగడ ఆరోగ్యం మెరుగుపడాలని పూజలు

విశాలాంధ్ర - శంఖవరం : కాకినాడ జిల్లా శంఖవరం మండలం సిద్దివారిపాలెంలో ప్రసిద్ధి గాంచిన అయ్యప్పస్వామి దేవాలయంలో మాజీ మంత్రి వైసీపీ పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం మెరుగుపడాలని వైసీపీ నాయకులు ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త భూపతి కుసుమంచి సత్యశ్రీనివాస రావు గురుస్వామి, ఆలయ అర్చకులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని పూజలు నిర్వహించారు.

జములపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - పిఠాపురం : మండలంలో జములపల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి గంగాధర్‌రావు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రసాయనిక వ్యవసాయానికి ప్రత్యామ్నాయంగా ప్రతి రైతు తక్కువ ఖర్చుతో ప్రకృతి వ్యవసాయం విధానాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఎరువులు, పురుగు మందులు వాడకుండా ఘనజీవమృతం గ్రామదేవ మృతం వివిధ రకాల కషాయాలతో పురుగులను తెగుళ్లను నివారించు కోవచ్చుని తద్వారా అధిక స్థాయిలో ఖర్చులు తగ్గించుకోవచ్చిని తెలిపారు. అదేవిధంగా ఆరోగ్యవంతమైన పంటను పండించు కోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మూర్తి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిహెచ్ గంగరాజు, గ్రామ నాయకులు పి రామిరెడ్డి, ఏ సత్యనారాయణమూర్తి, డి అర్జున్ రావు మరియు రైతులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో తనిఖీ

విశాలాంధ్ర - అమలాపురం : జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె ప్రయాణికులతో నేరుగా మాట్లాడి బస్ స్టేషన్‌లోని సౌకర్యాల గురించి ఆరాతీసారు. ప్రయాణికులకు తాగునీరు, టాయిలెట్లు, రిజర్వేషన్ కౌంటర్, ఎంక్వైరీ కౌంటర్, విద్యార్థుల కొరకు బస్‌పాస్ కౌంటర్, కార్గో కౌంటర్ ఉన్నాయని కోనసీమ జిల్లా ప్రజారవాణాధికారి ఎస్‌టిపి రాఘవ కుమార్, జెసి నిశాంతికి వివరించారు. తదుపరి డిపోలోని గ్యారేజ్‌లోని బస్సుల నిర్వహణ గురించి అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్యనారాయణమూర్తి, జాయింట్ కలెక్టర్‌కు వివరించారు. డిపో అధికారులతో మీటింగ్ నిర్వహించి ఈ నెల 15 నుంచి అమలులోకి రానున్న స్త్రీ శక్తి పథకం గురించి ముందుగా ప్లాన్ చేసుకోవాలని, అదనపు రెవెన్యూ గురించి కార్గో ఆదాయం పెంచుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వరహాల బాబు తదితరులు పాల్గొన్నారు.

జక్కంపూడికి ఘన నివాళి

విశాలాంధ్ర - అమలాపురం : మాజీమంత్రి జక్కంపూడి రామ్మోహన రావు 72వ జయంతిని పురస్కరించుకుని వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి ఉంగరాల సంతోష్ ఆధ్వర్యంలో తాళ్లరేవు సంతపేట సెంటర్లో గల వైయస్సార్ విగ్రహం వద్ద మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు నివాళు లర్పించారు. మొదటగా తాళ్లరేవు జడ్పిటిసి సామ్యూల్ సాగర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు కాదా గోవింద్ కుమార్, ఉంగరాల సంతోష్ జక్కంపూడి ఫోటోకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తాళ్ళరేవు సిహెచ్ సి నందు రోగులకు పళ్ళు, బ్రెడ్, బిస్కెట్లు పంచారు. జెడ్పిటిసి సామ్యూల్ సాగర్ మాట్లాడుతూ జక్కంపూడి ఆదర్శప్రాయుడని ఈ జిల్లా నుంచి పలు దఫాలు ఎమ్మెల్యేగా మంత్రిగా తన మార్కు చూపించారని తెలియజే శారు. ఉంగరాల సంతోష్ మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన రావు వ్యక్తి కాదు శక్తి అని నేటి రాజకీయాల్లో ఉన్నటు వంటి యువత ఆయ నను ఆదర్శంగా తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొప్పనాతి నాగరాజు, ముమ్మిడివరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పందిరిపల్లి రాజేష్, మల్లవరం ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, పోలేకురు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, సీనియర్ నాయకులు బొంతు మోహన్, చిట్టూరి చలపతి, రేవు నాగేశ్వరరావు, పోతుల రత్నకుమారి సంగాడి శ్రీను, గంటా దిలీప్, బళ్ళ దుర్గాప్రసాద్, గునిపే విష్ణు పాల్గొన్నారు.

జననేత రామ్మోహనరావు జయంతి

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో అనేక గ్రామాల్లో జననేత మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు జయంతి ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సీతానగరం మదర్ తెరిసా సెంటర్లో వైసీపీ సీనియర్ నాయకులు డాక్టర్ బాబు ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జనాయోదుడు స్వర్గీయ జజ్జంపూడి రామ్మోహన్‌రావు అని కొనియాడారు. ఆ రోజులో సమస్యల కోసం ఏ ఒక్కరూ అన్నా అంటూ ఆయన వద్దకు వెళ్ళినా రాత్రీ పగలూ తేడా లేకుండా రోడ్డెక్కిన ధన్యజీవి జక్కంపూడి రామ్మోహన్‌రావు అన్నారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు కేంద్రంగా నిలివారు అని అన్నారు. నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తూ ఆయన కుమారు జక్కంపూడి రాజా, గణేష్ ప్రజా పోరాటలు చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, గంటా శ్రీనివాసరావు, వలవల వెంకటరాజు మొదలగు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

విశాలాంధ్ర - పెదపూడి : మండలంలోని కరకుదురు పంచాయతీలో జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్ సభ్యులు శానిటేషన్ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించడం జరిగింది. బుధవారం కరకుదురు పరిశీలనకు వచ్చిన రిసోర్స్ సెంటర్ సభ్యులు డిప్యూటీ ఎంపీడీవో మేడపాటి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తడి పొడి చెత్త సేకరణ సక్రమంగా జరుగుతున్నట్లు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పారిశుధ్య పనులతీరు బాగుందని లోకల్ ట్రైనింగ్ సెంటర్‌గా మార్చేందుకు అవకాశాలు పరిశీలించడానికి ఇక్కడికి రావడం జరిగిందని డీపీఆర్సీ సభ్యులు తెలిపారు. అయితే కొంత సమయం కావాలని పూర్తిస్థాయిలో శానిటేషన్, మంచినీళ్లు సరఫరా వంటివి పూర్తిస్థాయిలో కల్పించి తదుపరి లోకల్ ట్రైనింగ్ సెంటర్‌గా మార్పు చేద్దామని సభ్యులు గ్రామసభలో నిర్మించారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలంతా ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని గ్రామ పెద్ద దత్తుడు సూచించారు. గ్రామానికి మరొక పారిశుధ్య కార్మికుని నియమించు కోవాలని పంచాయితీ కార్యదర్శి సూర్యలక్ష్మికి డిపిఆర్‌సి సభ్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎమ్ఎస్ఎన్ రెడ్డి, డిపిఆర్సి టీం సభ్యులు జి రాజ్ కుమార్, కె దేవిడ్ రాజు, పి రామకృష్ణ, కెవిఎస్ గణేష్, సిహెచ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించడం చట్ట విరుద్ధం

విశాలాంధ్ర - అమలాపురం : విద్యా సంస్థల్లో రాజకీయనాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు ప్రవేశించడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 1న రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన ఉత్తర్వులలో పాఠశాలలో అనుమతి నిరాకరణపై జీవోను వెనక్కు తీసుకోవాలని, ఇతర రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి హక్కుల కోసం విద్య రంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాల నిర్వహిస్తాయని, ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై రాజకీయ పార్టీలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగాదొక్కే చర్యగా తప్పు పట్టడం జరుగుతుందని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలన్నీ కూటమి ప్రభుత్వ నాయకులదేనని, ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై భావిస్తున్నామని, ఇది ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ ఉత్తర్వులను వెనుక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పితాని బేబీ రావు, కొనుకు వెంకటేశ్వరరావు, సాధనాల రామకృష్ణ, యండమూరి శ్రీనివాస్, గానుగుల సత్యనారాయణ పాల్గొన్నారు.

మ్యాథ్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ మ్యాథ్స్ లెక్చరర్ పోస్టుకు దరఖాస్తులు స్వీకరిస్తు న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి సూర్యనారా యణరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. వచ్చే దరఖాస్తులను ఈ నెల 12 సాయం త్రం 5 గంటల లోపు సమర్పించాల్సి ఉంటుం దన్నారు. ఇంటర్వ్యూకు సంబంధించిన తేదీని తరువాత తెలియజేస్తామని పేర్కొన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు త్వరిత గతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టు కావడంతో నియామకం తాత్కాలికంగా ఉంటుందని వివరించారు. అభ్యర్థుల ఎంపిక విద్యార్హతలు, అనుభవం ఆధారంగా జరుగుతుం దని తెలిపారు. ఎంపికైన వారికి ప్రభుత్వ నియమావళి ప్రకారం గౌరవ వేతనం చెల్లిస్తారు. వివరాలకు కళాశాల కార్యాలయంలో సంప్రదిం చవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని ఆసక్తి ఉన్న అభ్యర్థులు వినియోగించుకోవాలని సూచించారు.

జక్కంపూడి రామ్మోహన్‌రావు జయంతి

విశాలాంధ్ర - రావులపాలెం : మాజీ మంత్రివర్యులు జక్కంపూడి రామ్మోహన్ రావు జయంతి సందర్భంగా రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్య క్షులు చిర్ల జగ్గిరెడ్డి, రామచంద్రపురం నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్, ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యత లోపించిన మధ్యాహ్న భోజన పథకం

విశాలాంధ్ర-యు కొత్తపల్లి : ఉప్పాడ, కొత్తపల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు కే సిద్దు, మండల కార్యదర్శి సిహెచ్ లోవరాజు అన్నారు. బుధవా రం ఉప్పాడ కొత్తపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనం పాఠశాల ఆవరణను పరిశీలించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక సమస్యలను గుర్తిం చినట్లు తెలిపారు. బెండపూడి నుంచి అల్లూరు సీతారామరాజు సంస్థ ఏదైతే ఉందో వారు వద్ద నుంచి భోజనం త్వరగా పాఠశాలకు తీసుకురా వడంతో భోజనం చల్లబడి పోయి ఉండలు కట్టినట్లు ఉండడంతో బాలికలు భోజనం చేయలేకపోతున్నారని తెలిపారు. కొంతమంది విద్యార్థులు ఇంటి వద్ద నుంచి క్యారేజీలు తెచ్చుకొని భోజనాలు చేస్తున్నట్లు విద్యార్థులు తెలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ ఉపాధ్యాయులను నిలదీయగా ఇంటి వద్ద నుంచి తెచ్చుకుంటున్న క్యారేజీలను కలిపి తినాలని బలవంతం చేస్తున్నారని దీనిని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. పాఠశా లల్లో విద్యార్థులకు తాగునీరు అందడంలేదని ఒక దాత ట్యాంకుల ద్వారా తాగునీరు అందిస్తున్న తాగునీరు సరిపోవటం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. సరైన మరుగుదొడ్లు, సైకిల్ పార్కింగ్ చేసేందుకు షెడ్లు లేకపోవడం దారుణమని అన్నారు. విద్యార్థుల సమస్యలపై మండల విద్యాశాఖ అధికారి వేణుగోపాలకు వినతి పత్రాన్ని అందించారు.

పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లాలో పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ (పీసీపీఎన్డీటీ) చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పీసీపీఎన్డీటీ చట్టం అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగింది. తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను చర్చించారు. అనంతరం లింగ నిర్ధారణ పరీక్షలు రూపు మాపేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే నిమిత్తం నూతనంగా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్, వాట్సాప్ నెంబర్‌ల గోడ పత్రికను జిల్లా కలెక్టర్..అధికారులతో కలిసి ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఆడశిశు జననాల పట్ల వివక్షను అరికట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి జిల్లాలో పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లాలో మొత్తం 17 ప్రభుత్వ, 141 ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు ఉన్నాయన్నారు. అన్ని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. గత జులై నెలలో 27 ఆకస్మిక తనిఖీలు, 13 ఆపరేషన్లు చేయడం జరిగిందని ఆయన వివరించారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటు చేసేందుకు మూడు, రెన్యూవల్ కొరకు రెండు, యంత్ర పరికరాలు మార్పుకు రెండు, యంత్ర పరికరాలు యాడింగ్ ఒకటి, క్లోజర్ అనుమతులకు మూడు, ఉద్యోగుల మార్పుకు ఒకటి ధరఖాస్తులకు కమిటీ ఆమోదం జారీ చేసిందన్నారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-3368, వాట్సాప్ నెంబర్ 9494113365కు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పీసీపీఎన్డీటీ చట్టంలో నిర్దేశించిన నిబంధనలు అన్ని స్కానింగ్ సెంటర్లలో తప్పని సరిగా పాటించేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా జె నరశింహనాయక్, అధనపు ఎస్పీ ఎంజేవీ భాస్కర రావు, డీసీహెచ్ఎస్ డా ఎస్ స్వప్న, డీఐవో డా కెవి సుబ్బరాజు, ఎపీపీ డి నాగబాబు, జీజీహెచ్ రేడియాలజీ హెచ్ఓడి డా బి అనురాధ, స్వచ్ఛంద ప్రతినిధులు కె వెంకటరావు, పి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్స్ మా ఇంటికి బిగించొద్దు

విశాలాంధ్ర - పెద్దాపురం : స్మార్ట్ మీటర్‌ను మా ఇంటికి బిగించవద్దని డిమాండ్ చేస్తూ దివిలి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రజావేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి విద్యుత్ శాఖ అధికారికి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా కేదారి నాగు మాట్లాడుతూ ఆదానీ విద్యుత్ స్మార్ట్ మీటరును మా ఇంటికి బిగించవద్దని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ స్మార్ట్ మీటర్‌ను ప్రజల అనుమతి లేకుండా వెయ్యవద్దని చెప్పారు గానీ రూరల్ ప్రాంతంలో గోరంటలో ఇళ్ళకు స్మార్ట్ మీటర్లు వేస్తున్నారని అనుమతి లేకుంటే ఎలా వేస్తున్నారన్నారు. ఇప్పటికే షాపులకు స్మార్ట్ మీటర్లు బిగించారని అది ఏ కంప్లెయింట్ వచ్చినా ఆన్‌లైన్ ద్వారా రిజిస్టర్ అయిన తరువాత మాత్రమే రిపేరు చెయ్యడం అవుతుందన్నారు. లోకల్‌లో ఉన్న విద్యుత్ కార్యాలయం వారు ఎవరు దీనిని రిపేరు చెయ్యడానికి సాధ్యం కావడం లేదని అన్నారు. తక్షణం బిగించిన స్మార్ట్ మీటర్లను తొలగించి పాత మీటర్లను వెయ్యాలని డిమాండ్ చేసారు. కరెంటు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో మాగాపు నాగు, రామిశెట్టి సుబ్రమణ్యం, మంతెన సత్తిబాబు, దేవాడ పాపేశ్వరరావు, కృష్ణమూర్తి, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

పవిత్రోత్సవాల్లో ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాల్లో చివరిరోజయిన బుధవారం స్వామివారిని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఆయనతోపాటు పశ్చిమగోదావరి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామరాజు, సెక్రటరీ కొత్త శ్రీనివాస్, భారతీ విద్యా భవన్ చైర్మన్ విశ్వనాథరాజు, గాంధీ, సురేష్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే బండారుకు దేవస్థానం డిప్యూటీ చైర్మన్ నల్లం సూర్య చక్రధర రావు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు స్వామి వారి పవిత్రాలు, వేదాశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న స్వామి వారి కోనేరు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. వాడపల్లి అభివృద్ధికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నామని మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా వాడపల్లి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. సుమారు 3వేల మంది ఒకే మారు భోజనం చేసే విధంగా వకుళమాత అన్నదాన కేంద్రం త్వరలోనే అందుబాటులోకి రానుందని తెలిపారు. అనంతరం కోనేరు అభివృద్ధి పనులను పరిశీలించారు.

కార్మికుల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరగబోతున్న రోజుల్లో గ్రామాల్లో గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం నిధులు లేక విల విల లాడుతున్నది. పంచాయతీరాజ్ శాఖ మాత్యులు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగస్టు 12లోపు ఈ పంచాయతీలకు ప్రభుత్వమే నిధులు కేటాయించి కార్మికులకు నెలల తరబడి బకాయిలు ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు చింతపల్లి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కాకినాడ జిల్లా రూరల్ ప్రాంతంలో ఉన్న 18 గ్రామ పంచాయతీల్లో నిధుల కొరతతో పారిశుధ్య కార్మికులకు నెలల తరబడి జీతాలు విడుదల చేయకపోవడంతో కుటుం బాలకు తిండికి లేక, ఇంటి అద్దెలు కట్టుకోలేక, అప్పుల సుడిగుండంలో చిక్కుకొని అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామాల్లో సేవచేసే పంచాయతీ కార్మికులకు ఇంద్రపాలెం పంచాయతీలో మే, జూన్, జూలై మూడు నెలల జీతాలు బకాయి, రమణయ్యపేట పంచాయతీలో జూన్ , జూలై రెండు నెలలు, తూరంగి పంచాయతీలో జూన్, జూలై రెండు నెలలు బకాయిలు ఉన్నాయి. ఆగస్టు నెల మొదటి వారం గడిచినా నేటికీ ఇంకా కార్మికులకు జీతాలు చెల్లించలేదు. అనేక పంచాయతీల్లో ఇదే పరిస్థితి కొనసాగు తున్నది. ఇంటి పన్నులతోనే అభివృద్ధి చేస్తామంటే నిధులు సరిపోని పరిస్థితి ఉంది. గత 14 సంవత్సరాలుగా పాలకవ ర్గాలు లేని కారణంగా ఏ గ్రాంటులురాని ఈపంచాయతీల్లో కార్మికుల జీతాలు రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించేటట్లు మంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని అజయ్ కుమార్ కోరారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ జీతాల సమస్య పరిష్కారానికి తగిన చొరవ తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం నిధులు తక్షణం వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

గిడ్డంగుల సంస్థ వ్యవస్థాపక దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : స్థానిక గిడ్డంగుల సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ 68వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ విశ్రాంతి జనరల్ మేనేజర్ ఐ ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ 1958 ఆగస్టులో 2127 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల నాలుగు గిడ్డంగులతో ఈ సంస్థ ప్రారంభమైం దన్నారు. నేడు 15.5 లక్షల నిల్వ సామర్థ్యం గల 120 గిడ్డంగులతో ఈ సంస్థ రైతులకు సేవలు అందిస్తుందని అన్నారు. గిడ్డంగుల సంస్థ మేనేజర్ బి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంస్థ వలన ప్రత్యక్షంగా, పరోక్షం గా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ నాయుడు, సత్యనారాయణలను సిబ్బంది ఘనంగా సత్కరించారు.

సాగు, తాగునీటికి ప్రాధాన్యత

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అటు సాగునీరు ఇటు తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్న కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ అభినందనీయులని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే పదవిని అలంకారప్రాయంగా కాకుండా బాధ్యతగా ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో గ్రామీణ ప్రాం తాలు అధికంగా ఉండటంతో పంట పొలాలకు సాగునీరు అందించడానికి పెద్ద ఎత్తున పూడికలు తీసే పనిని నిరంతరం కొనసాగించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలందరికీ సురక్షితమైన తాగునీరు అందించే దిశగా 27 రక్షిత మంచినీటి ట్యాంకు లను మంజూరు చేయించడం హర్షణీయమన్నారు. అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో నీటి సరఫరా కావాలంటే పండూరు చెరువును మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. సురక్షితమైన తాగు నీరు అందించడానికి ప్రతిరోజు క్లోరినేషన్ జరిపేందుకు ఎమ్మెల్యే నానాజీ ప్రత్యేక చర్యలు చేపట్టాలని అడబాల తెలిపారు.

ట్రాఫిక్‌తో వాహనదారుల ఇక్కట్లు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ, కాకినాడ బీచ్ రోడ్లో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. ట్రాఫిక్‌ను సరి చేయవలసిన పోలీసులు కానరాకపోవడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు గురయ్యారు. బుధవారం ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో పర్యాటక తాకిడి ఎక్కువైంది. దీంతో కారులు, ద్విచక్ర వాహనాలు ఇరువైపులా నిలుపుదల చేయడంతో నేమము సమీపం వద్ద ఉన్న రెండు చిన్న వంతెనల వద్ద భారీ వాహనాలు రావడంతో వాహనదారులు గంటల తరబడి వేచి ఉండవలసిన పరిస్థితి నెలకొంది. సాయంత్రం సమయంలో బీచ్ రోడ్లో గస్తీ కాస్తున్న పోలీసులు ట్రాఫిక్కును నియంత్రించేందుకు కనీస ప్రయత్నం కూడా చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు.

సీపీఐ తూర్పుగోదావరి జిల్లా మహాసభ దృశ్యమాలిక

రీసర్వే పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర -ఏలూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన దరఖాస్తులను పరిష్కరించిన తరవాత దరఖాస్తుదారులతో పరిష్కార విధానంపై మాట్లాడి వారి సంతృప్తి స్థాయిని తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తహసీల్దార్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం రీ సర్వే,భూసేకరణ,పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలకు నేరుగా సేవ చేసే అరుదైన అవకాశం రెవిన్యూ సిబ్బందికి మాత్రమే వస్తుందని, సమస్యల కోసం రెవిన్యూ అధికారుల వద్దకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించడమే కాక,వారి సమస్యను సావధానంగా విని నిబంధనల మేరకు సానుకూల విధానంలో పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సమస్య పరిష్కారం అయిన తరవాత పరిష్కార విధానం,దరఖాస్తుదారుల సంతృప్తి చెందారా..లేదా అన్న విషయాన్నీ తహసీల్దార్లు స్వయంగా ఫోన్ చేసి తెలుసుకోవాలని,అప్పుడే ప్రభుత్వ సేవలపై ప్రజలకు అనుకూల అభిప్రాయం ఏర్పడుతుందన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్,ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ,ఎస్డిసి భాస్కర్,సర్వే శాఖ ఏడి అన్సారీ, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య,కలెక్టరేట్ సూపెరింటెం డెంట్లు చల్లన్న దొర,విజయ్ కుమార్ రాజు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు పాల్గొన్నారు.

ఆదికర్మయోగి అభియాన్ అమలు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర- ఏలూరు: గిరిజన ప్రాంతాల్లో సమర్ధవంతమైన పాలన అందించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఆదికర్మయోగి అభియాన్ సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.బుధవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఆదికర్మయోగి అభియాన్ పై నిర్వహించిన జిల్లా అధికార్ల ఓరియంటేషన్ కార్యక్రమంలో కలెక్టర్ వెట్రిసెల్వి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఉద్దేశింపబడిన ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో గిరిజన యువతకు అవకాశాలను అందిస్తూ బాధ్యతాయుతమైన పాలనతో గిరిజన ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధిని, చివరిమైలు వరకు సేవలను బలోపేతం చేయాలన్నారు. జిల్లాలోని 9 మండలాల్లో ఆదికర్మయోగి అభియాన్ అమలు చేయబడుతుందన్నారు. ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించనున్నామన్నారు. దీనికోసం రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన మాస్టర్ ట్రైనీలను ఎంపికి శిక్షణ అందించారన్నారు. మాస్టర్ ట్రైనీలు జిల్లాలోని బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం, టి. నర్సాపురం,చింతలపూడి, నూజివీడు, చాట్రాయి 9 మండలాల్లో ఈనెల 12 నుంచి 3 రోజుల పాటు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తాంన్నారు. జిల్లాలోని గిరిజనలు, సంచారజాతుల వారి

అభ్యున్నతి కోసం అన్ని పథకాలు, సేవలు సంతృప్తిస్థాయిలో అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యా, వైద్య, ఆరోగ్యం,త్రాగునీరు, రోడ్లు, గృహాలు, మహిళా శిశుసంక్షేమం, సెల్ టవర్స్ ఏర్పాటు, తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వీటితోపాటు సర్వీసు డెలివరీకి సంబంధించి ఆధార్ లేనివారికి ఆధార్, కులధృవీకరణ పత్రం ఇప్పించడంలో ఏమైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించడం, నైపుణ్యాభివృద్ధికి శిక్షణా ఏర్పాట్లు, 30 కేజీల బియ్యం అందజేత, ఇతర జీవనోపాధులు కల్పించడం వంటి చర్యలు తీసుకోవాల న్నారు. సమావేశంలో ఐటిడిఏ పివో కె. రాములనాయక్, డిఇఓ ఎం. వెంకట లక్ష్మమ్మ, సమగ్ర శిక్షాఅభియాన్ ఏపిసి పంకజ్ కుమార్, పశుసంవర్ధకశాఖ జెడి గోవిందరాజులు, జిల్లా హౌసింగ్ అధికారి జి.వి.వి. సత్యనారాయణ, పౌర సరఫరాల సంస్థ డిఎం శివరామమూర్తి, డిసిహెచ్ఎస్ డా. పాల్ సతీష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధ్ బాబు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. జితేంద్ర, అధికారులు, మాస్టర్ ట్రైనీలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏఐటీ యూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమ సుందర్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ దశలవారీ ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం సిపాయిపేట భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశానికి ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. వీర్రాజు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు చిర కాలంగా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. దఫాదఫాలుగా ఉద్యమాలు చేసినా అధికారులు

స్పందించడం లేదన్నారు. పారిశుధ్య, ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదని, ఉద్యోగులనే పేరుతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్త సమ్మెకు నోటీసు ఇచ్చామని, ప్రభుత్వం తగు చర్యలు తీసుకోని పక్షంలో సమ్మె అనివార్యమని ఓసూరి స్పష్టం చేశారు.రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి. సోమసుందర్ మాట్లాడుతూ ఉద్యోగులకు, కార్మికులకు పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, మున్సిపల్ కార్మికులకు పెండింగు డిఎ బకాయిలు చెల్లించాలని, ఎరండ్ లీవులు సొమ్ము చెల్లించాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఏరియా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున జీవిస్తున్న పారిశుధ్య కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వాలని, వారికి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారా యణ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే.చంద్రరావు, తదితరులు సంఘీభావం తెలిపారు.

మత్స్యకారులను విడుదల చేయాలి

విశాలాంధ్ర-కాకినాడ : నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య కారణంగా దురదృష్టవశాత్తు శ్రీలంక దేశ సముద్ర జలాల్లోకి ప్రవేశించి బందీలుగా చిక్కుకున్న కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకా రులను సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం శ్రీలంకలో భారత్ కాన్సుల్ జనరల్ అధికారి సాయి మురళికి లేఖ రాశారు. కాకినాడ జగన్నాధపురం చెందిన పంతాడి బ్రహ్మానందంతో పాటు మరో ముగ్గురు మత్స్యకారులు ఈనెల 2న తమిళనాడులో రెండు బోట్లను కొనుగోలు చేసి సముద్ర మార్గం ద్వారా కాకినాడ తీరం వైపు వస్తుండగా రెండు రోజుల తర్వాత నావిగేషన్ వ్యవస్థలో ఏర్పడిన సాంకేతిక సమస్య వల్ల దారి తప్పి అనుకోకుండా శ్రీలంక జలాల్లోకి ప్రవేశించడంతో కంకేసంతురై వద్ద శ్రీలంక నేవీ అధికారులు మత్స్య కారులను అదుపులోకి తీసుకున్నారని వివరించారు. ప్రస్తుతం జాఫ్నాలో రిమాండ్లో ఉన్న నలుగురు మత్స్యకారులను విడుదల చేసి సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అధికారులను కోరారు. ఎంపి ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీలంకలో నిర్బం ధంలో ఉన్న మత్స్య కారులను సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చేం దుకు తనవంతు కృషి చేస్తున్నానని, దీనిపై శ్రీలంకలో భారత రాయబార కార్యాలయ అధికా రులతో ఎప్పటి కప్పుడు సంప్రదింపులు జరపడంతో పాటు కేంద్ర విదేశీ వ్యవ హారాల శాఖ అధికారులతో మాట్లాడుతున్నానని, మత్స్యకారులు త్వరలోనే స్వదేశానికి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టాలని వినతి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : నగర పంచాయతీ పరిధిలోని అప్పన్నపాలెం బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టాలని అప్పన్నపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు వినతిపత్రం అందజేశారు. సుమారు 8 గ్రామాల ప్రజలకు రాకపోకలు కల్పించే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏదైనా నిత్యవసర సరుకులు, అత్యవసర పరిస్థితులలో వైద్యం నిమిత్తం అటు జగ్గంపేట ఇటు ఏలేశ్వరం వెళ్ళేందుకు ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. వీలైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, చిక్కాల లక్ష్మణరావు, బూర్ల అప్పలరాజు, సుంకర వెంకన్న బాబు, ఓసుం మంగ పాల్గొన్నారు.

లెక్చరర్ వేధింపులు తాళలేక విద్యార్థిని ఆత్మహత్య

విశాలాంధ్ర-కాకినాడ : అమలాపురం బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం మోడేకు ర్రుకు చెందిన వాసంశెట్టి నాగలక్ష్మి అమలా పురం విద్యానిధి

కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. మ్యాథ్స్ టీచర్ మందలిం చడంతో ఐదు రోజుల క్రితం పురుగుల మందు సేవించి నాగలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడింది. తొలుత కొత్తపేట లోని చిన్నంరాజు ఆసుపత్రిలో చికిత్స అందించారు. అనంతరం అక్కడినుండి పిఠాపురంలోని ట్రినిటీ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. నాగలక్ష్మి చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందింది. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతదేహాన్ని అమలా పురం విద్యానిధి కళాశాలకు తరలిస్తారన్న సమాచారంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతదేహాన్ని కిమ్స్ ఆసుపత్రి వద్ద ఉంచి విద్యానిధి కళాశాల యజమాన్యం రాజీ కుదిర్చే ప్రయత్నాలు చేస్తున్నారు. మృతురాలు నాగలక్ష్మి లెక్చరర్ వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్నట్లు ఇప్పటికే మెజిస్ట్రేట్కు వాంగ్మూలం ఇచ్చింది.

పత్సమట్లతోనే ప్రజల సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర-ఉంగుటూరు : పల్లె పల్లెకు పత్సమట్ల కార్య క్రమంతో ప్రజల సమస్య లను పరిష్కారం చేస్తున్నా మని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. బుధవారం ఉంగు టూరు మండలం యర్రమిల్లి పాడు, కంసాలిగుంట, నల్లమాడు శివారు రామ చంద్ర పురం, గోపాలపురం శివారు పందిరెడ్డిగూడెం, గొల్లగూడెం, చేబ్రోలు గ్రామాలలో పల్లె పల్లెకు పత్స మట్ల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛంద్ర కార్యక్రమంలో ఆదర్శవంతంగా ఉంది: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చేబ్రోలు గ్రామం ఆదర్శవంతంగా ఉందని ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు అన్నారు. బుధవారం చేబ్రోలులో సుప్రీం ట్రైనింగ్ సెంటర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఎమ్మెల్యే ప్రజలతో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని, సింగల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేదిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీ సునీత, ఎంపీడీవో మనోజ్, కార్యదర్శి శ్రీనివాస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సుపరిపాలన అందిస్తాం : ఏపీ మహిళా సాధికార సహకార చైర్మన్ పీతల సుజాత

విశాలాంధ్ర-భీమ వరం: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలను దివాలా తీయించి అవి నీతికి పాల్పడి అక్రమ ంగా సంపదను దోచు కున్నారని ఏపీ మహిళా సాధికార సహకార చైర్మన్ పీతల సుజాత అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని 26, 27 వార్డుల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీతల సుజాత మాట్లాడుతూ నిధులు కొరత ఉన్నా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తున్నామన్నారు. టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 25వ తేదీ నుండి స్మార్ట్ రేషన్ కార్డులు కూటమి ప్రభుత్వం పంపిణీ చేయనున్నదని తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థ సారథి మాట్లాడుతూ స్థానికుల సమస్యలను తెలుసుకునేందుకే ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక వార్డుల్లోని డ్రైనేజీ శానిటేషన్ సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీ నుండి ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గనిరెడ్డి త్రినాథ్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి మైలబత్తుల ఐజాక్ బాబు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్, టిడిపి నాయకులు ఎద్దు యేసుపాదం, గంటా త్రిమూర్తులు పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షునిగా బజారు రాంబాబు



విశాలాంధ్ర ఆగిరిపల్లి: ఆగిరిపల్లి మండలం కనసనపల్లి గ్రామంలో బజారు రాంబాబుని గ్రామ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నుకోవటం జరిగింది. కార్యక్రమంలో వైసీపీ మండ లం అధ్యక్షులు బెజవాడ రాంబాబు,జిల్లా ఉపాధ్యక్షులు పల్లగాని నరసింహ రావు, జిల్లా కార్యదర్శి మట్ల హరిబాబు, ఎంపీపీ గోళ్ల అనూష ఇస్సాకు, సర్పంచ్ అమ్మిశెట్టి సంజీవరావు, గుర్రం శ్రీనివాసరావు, ఈలప్రోలు సుబ్బయ్య, వాకా సక్కేశ్వరరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో ఈనెల 12వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్రీయ బాలస్వాస్త్య కార్యక్రమంలో భాగంగా నిర్వ హించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ అవగాహన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లా డుతూ జిల్లాలో ఏడాది నుంచి 19 ఏళ్ల లోపువారికి నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. నులిపురుగుల నివారణ దినోత్స వం రోజైన ఈనెల 12వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో ఏడాది నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆగస్టు 12వ తేదీన ఎవరైనా మాత్రలు వేసుకోకపోతే ఆగస్టు 20వ తేదీన వారు మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకో వాలన్నారు. ఈ సందర్భంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, (గోర్లు కత్తిరించుకోవడం, భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు సబ్బుతో కడుక్కోవడం) కాళ్ళకు చెప్పులు ధరించడం, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా మరుగు దొడ్లను వాడటం వంటి అంశాలపై "ఆరోగ్యవిద్య" ద్వారా అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యా యులు, తల్లి దండ్రులు, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి కార్యకర్తలు, స్వయం సహాయక బృందాలు అందరూ కలసి ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలన్నారు. దేశ వ్యాప్తంగా 01 నుండీ 02 సంవత్సరాలలోపు పిల్లలకు 200 మిగ్రా. మరియు 03 నుండీ 19 సంవత్సరాలలోపు పిల్లలకు "ఆల్బెం డజోల్" 400 మిగ్రా. మాత్రలు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో మధ్యాహ్న భోజనం తరువాత మింగిస్తారు. పాఠశా లలకు వెళ్ళని పిల్లలు అంగన్వాడీ కేంద్రాలలో మింగిం చడం జరుగుతుంది. కార్యక్రమం లో డిసిహెచ్ఎస్ డా.పాల్‌సతీష్ కుమార్, డీఎంహెచ్ఓ డా. పి.జె.అమృతం, ఎన్.టి.ఆర్. ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డి నేటర్ డా. రాజీవ్, జెడ్పి సిఇఓ ఎం. శ్రీహర్, నగర పాలక సంస్థ కమీషనర్ ఎ. భానుప్రతాప్, ఐసిడిఎస్ పిడి పి. శారద, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్.వి. నాగరాణి, ఆర్బి ఎస్ కె ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. నరేంద్రకృష్ణ, ప్రోగ్రాం మేనేజర్ బి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం

విశాలాంధ్ర - కలిదిండి: రాష్ట్ర అభివృద్ధి ధ్యేయ ంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ఎంపీపీ వలవల. రామా రావు తెలిపారు. బుధ వారం మండలంలోని కోరుకొల్లు గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. నాయకులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరిం చారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకుని వాటిని త్వరితగతిన పరిష్కరిం చేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అమజాల బాబులు, సాయి, సిహెచ్. శ్రీనివాసరావు, అందే. బాబి, సీహెచ్. మహంకాళరావు, ఎర్రంశెట్టి. విజయ సారథి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణానికి మొక్కలు నాటాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి అంటే ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలి అని కొయ్యలగూడెం రోటరీ క్లబ్ అధ్యక్షులు మాదేటి సత్యనారాయణ అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పరింపూడి ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పండ్ల మొక్కలను రోటరీ క్లబ్ ద్వారా అందజేసినట్లు ఆయన తెలియజేశారు. విద్యార్థి దశ నుంచే చెట్లు పెంచే విధానం కూరగాయలు పండించే విధానం తెలుసుకుని అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులలో చెట్లు పెంచే విధానం అలవాటు చేసేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు సత్యనారాయణ పేర్కొన్నారు. దారం సత్తిరాజు, చిరవూరి శ్రీనివాసరావు,మజ్జి.సూరిబాబు, బోనగిరి పాపారావు, బొమ్మ దుర్గబాబు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం ఏర్పాటు అభినందనీయం

విశాలాంధ్ర-నరసాపురం: రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయ మని సెక్రటరీ, కర స్పాండె ంట్ డాక్టర్ అందే రామ సతీష్ అన్నారు. శ్రీ వై ఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ జాతీయ సేవా పథకం, ఎన్. సి. సి., నర్సా పురం పట్టణ లయన్స్ క్లబ్, నరసా పురం రాయల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ వై ఎన్ కళాశాల వైస్ ప్రెసిడె ంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు 85వ జన్మదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. కళాశాలను ఎంతో అభివృద్ధి పథంలో నడిపించిన డాక్టర్ చిన్న మిల్లి జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు మాట్లాడుతూ డాక్టర్ 85 సంవత్సరాలు నిండిన శుభ సందర్భంగా 85 మంది విద్యార్థిని విద్యార్థులతో రక్తదానం ఇవ్వడం జరిగిం దని, అందుకు వారిని అభినం దిస్తున్నానన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె ఎస్ వి రంగారావు, డీన్ ప్రొఫెసర్ గంధం శ్రీ రామకృష్ణ, హెచ్ ఆర్ డి డైరెక్టర్ డాక్టర్ చినిమిల్లి శ్రీనివాస్, బి.ఈ.డి. ప్రిన్సిపాల్ డా. శాంతి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ చింతా సోమేశ్వరి, ఎన్. సి. సి. లెఫ్టినెంట్ సునీత, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ డి.చిట్టిబాబు, సెక్రటరీ ఆర్ భరణి, కోశాధికారి ఎస్ రమేష్, సీనియర్ లయన్ మెంబర్ రాజేంద్ర ప్రసాద్, రంగినీడి సుబ్బారావు, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఘనంగా దివంగత జక్కంపూడి రామ్మోహనరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడియం : దివంగత జక్కంపూడి రామ్మోహనరావు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శనీయుడని మాజీ వ్యవసాయ సలహా మండల కమిటీ అధ్య క్షులు ఈలి గోపాల రావు అన్నారు. కడియం మండలం దోసాలమ్మ కాలనీలో, ఈలి గోపాలరావు ఆధ్వర్యంలో, స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు 72 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జక్కంపూడి విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కేకు కట్ చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఈలి గోపాలరావు మాట్లా డుతూ స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు రాజకీయ జీవితం తమలాంటి ఎందరో నాయకు లకు ఆచరణీయమ న్నారు. ఇటు జిల్లా రాజకీయాలలోనూ, అటు రాష్ట్ర రాజకీ యా లలోనూ తనదైన ముద్ర వేశారన్నారు. రాజకీయంగా ఆయన అడుగు జాడల్లో పయనిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జేగురుపాడు గ్రామ సర్పం చ్ వై సతీష్ చంద్ర స్టాలిన్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు, శాకా కిరణ్, పి వీర్రాజు, బి ప్రసాద్, మార్గాని బలరామకృష్ణ, చింతపల్లి నూకవాణి, గాడి శ్రీను, సందీప్ మరియు వైసిపి కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాలు

డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు దంపతుల భక్తిశ్రద్ధ

విశాలాంధ్ర - ఆత్రేయ పురం : అంబేద్కర్ కోన సీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్రోత్స వాలు అంగరంగ వైభవంగా కొనసా గుతు న్నాయి. మంగళవారం రెండో రోజు ఉత్స వాల్లో భాగంగా ఉదయం విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, ప్రోక్షణ, పవిత్ర ప్రతిష్ఠ, ప్రధాన హోమాలు, అష్టకలశారాధన, మహాస్నపనము, నీరాజన, మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు తన సతీమణితో కలిసి స్వామివారికి పవిత్రాలను సమర్పించి భక్తిశ్రద్ధలు చాటారు. సాయంత్రం స్వస్తివాచనం, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, ప్రధాన హెూమాలు, పవిత్ర ఆరోహణ,తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు.

రాజ భాష పురోగతికి కృషి చేయాలి

విశాలాంధ్ర-సామర్లకోట : సామర్లకోట స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ అధ్యక్షతన రాజ్ భాష ఉపసమితి యొక్క త్రైమాసిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట రాజ్ భాషా అధికారి హేమంత్ వాడేకర్ రాజభాష యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ ఉద్యోగులు అందరూ తమ యొక్క దైనందిన కార్యకలా పాల్లో రాజ భాషను ఉపయోగిస్తూ రాజ భాష యొక్క పురోగతికి కృషి చేయాలని సూచించారు. ఈ సమా వేశంలో అధ్యక్షులైన స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ రాజ భాష ఉపయోగం గురించి తెలుపుతూ రాజ భాష పురోగతికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. హిందీ విభాగం డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయం, విజయవాడ నుండి విచ్చేసిన రాజ భాషా అధికారి, సీనియర్, జూనియర్ హిందీ అనువాదకులు, సామర్లకోట రైల్వే స్టేషన్‌లో పనిచేయు వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

సైన్స్ మానవ పురోభివృద్ధికి ఉపయోగపడాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : సైన్స్ మానవ పురోభివృద్ధికి ఉపయోగపడాలని, వినాశ నానికి కాదని ఎసిటి సైన్స్ సెంటర్ నిర్వ హకులు బుద్దా శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్, ఎసిటి సైన్స్ సెంటర్ సంయుక్తంగా హిరో షిమా దే నిర్వహించాయి. ప్రధానోపాధ్యా యులు రవీంద్ర అధ్యక్షతన హిరోషిమా-అణుబాంబు అనే అంశంపై సెమినార్ జరిగింది. బుద్దా శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అణు బాంబు ప్రమాదాన్ని వివరించారు. మానవుడు సైన్స్ పైన ఆదారపడి, సైన్స్‌ను అందుకొని అనేక రంగాల్లో ముందుకు తీసుకుపోతున్నారని అన్నారు. నిత్య జీవితంలో ప్రతి మనిషి సైన్స్‌ని నమ్మాల్సిందేనన్నారు. సైన్స్ నిరూప ణను నిలబడుతుందని తెలిపారు. సైన్స్ అందించిన ఫలాలు మానవులకు ఉపయోగ పడే విధంగా ఉండాలని కొంత మంది స్వార్ధానికి ఉపయోగపడకూ డద న్నారు. 1945 ఆగస్టు 6వ తేదీన జపాన్‌లోని హిరోషిమా నగరంపై అమెరికా లిటిల్ బాయ్ పేరుతో అణుబాంబును వేసిందని దీనివల్ల జరిగిన వినాశనం నుండి ఇప్పటికి కొలుకోలేని స్థితి ఏర్పడిందన్నారు. ఎంత అభివృద్ధి చెందినా అణుబాంబు ఫలితాలు ఇప్పటికి మానవ జీవనం పై పడుతూనే ఉందన్నారు. ప్రపంచానికి ఇప్పుడు కావల్సింది అణుబాంబు కాదని అన్నపానీ యాలు కావా లని మనందరం కోరుకోవాలని విద్యార్థులకు తెలిపారు. యుద్ధం ప్రజలపైన చాలా తీవ్ర ప్రభావాన్ని చూపుతుందనే విషయాన్ని మనం ఎప్పటికి మరిచిపో కూదన్నారు. పెద్దాపురం చిల్డ్రన్ క్లబ్ కార్యదర్శి రొంగల అరుణ్ పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర ఎంప్లాయిస్ & పెన్సనర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా టి పుల్లేశ్వరరావు

విశాలాంధ్ర - కాకినాడ/మండపేట : వైసీపీ రాష్ట్ర ఎంప్లాయిస్ అండ్ పెన్స నర్స్ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా మండపేట పట్టణానికి చెందిన టి పుల్లేశ్వం ౦రావును నియమిస్తూ వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన రెడ్డి బుధ వారం ఆదేశాలు జారీ చేసారు. వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ, మండపేట నియో జకవర్గ ఇన్‌ఛార్జి తోట త్రిమూర్తులు ప్రతిపాధన మేరకు ఈ నియామకం జరిగినం దున వారికి ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన న్నారు. మండ పేట పట్టణానికి చెందిన టి పుల్లేశ్వరరావు పోస్టల్ శాఖలో 35 సంవత్సరాల పాటు సబ్ పోస్టు మాస్టర్‌గా పని చేసారు. ఆయన సర్వీసు అంతా రామచంద్ర పురం, మండపేట అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగింది. ఈ రెండు నియో జకవర్గాలలో క్షేత్ర స్థాయిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాల్లో ఆయ నకు ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్నాయి. పోస్టల్ ఉద్యోగ సంఘానికి నాయకత్వం వహించారు. రిటైర్ అయినప్పటికీ ఇటీవల నంద్యాలలో జరిగిన పోస్టల్ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమావేశానికి అతిథిగా ఆయనను ఆహ్వానించి ఆయన సేవలను గుర్తించడం విశేషం.

మెగా జాబ్ మేళాలో 80 మంది నిరుద్యోగులకు ఉపాధి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం జరిగిన మెగా జాబ్ మేళాను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ మేళాలో ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలకు 241 మంది నిరుద్యోగులు హాజరవ్వగా 80 మందిని ఎంపిక చేసుకుని ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, వార్డు కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, కూటమి నాయకులు మేడిశెట్టి బాబి, జ్యోతుల పెదబాబు, డెవలప్మెంట్ కో-ఆర్డినేటర్ ఎన్ సత్యవతి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేఎంఎస్ రాజశేఖర్, డిఎస్‌డి ఎం కొండలరావు ఉన్నారు.

వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర-కాకినాడరూరల్ : రమణ య్యపేట అడబాల ట్రస్టు కార్యాలయం లో ప్రముఖ దంతవైద్యులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ తన పుట్టిన రోజును పురస్కరించుకుని వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మ కాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జన్మదినోత్సవాన్ని ఆడంబరంగా జరుపుకునే స్తోమత ఉన్నా కూడా పేద కుటుంబాలకు చెందిన వృద్ధుల సమక్షంలో జరుపుకోవాలనే తలంపుతో తన పుట్టినరోజును జరుపుకుంటున్న డాక్టర్ అడ్డాల సత్యనారాయణ సేవా తత్పరత అభినందనీయమన్నారు. వారి పూర్వీకులు నుండి కుటుంబమంతా సేవా తత్పరతతో కొనసాగడం అభినంద నీయమన్నారు. ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష, ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ కృష్ణమోహన్‌లు డాక్టర్ అడ్డాల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్య ంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ-జానకిరామలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ నగేష్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు మృతి

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలం లోని రావూరుపాడు వద్ద జరిగిన రోడ్ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తికి తలపై బలమైన గాయాలు అయ్యాయి. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గాయపడ్డ వ్యక్తి అందే నరసింహ (59సం) మృతి చెందారు. పెనకనమెట్ట గ్రామానికి చెందిన ఈ వ్యక్తి బంధు వులు ఇంటికి వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదానికి గురయ్యారు. మరో ఘటనలో మండల ఖేంద్రమైన తాళ్లపూడికి చెందిన క్రొవ్విడి వీర్రాజు (25) యువకుడు పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన జరిగింది. గ్రామస్థుల సమాచారంతో 108లో రాజమండ్రి ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. అక్కడ వైద్యం పొందుతూ మృతి చెందగా, కేసు నమోదు చేసుకుని పోస్ట్ మార్టంకి పంపి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు.